


# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 27 జనవరి 2022 సంపుటి: 03 సంచిక: 146 పేజీలు: 4 వెల: రూ 3-00


# ఘనంగా దేశ గణతంత్ర వేడుకలు

### రాజ్‌పథ్‌లో జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి కోవింద్
### ఆకట్టుకున్న సైనిక విన్యాసాలు, శకటాల ప్రదర్శనలు
### హాజరైన ప్రధాని మోడీ,మంత్రులు, అధికారులు





న్యూఢిల్లీ,జనవరి26(: దేశగణతంతర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. సైనిక పాటవం, అభివృద్ధి శకటాలు ఆకట్టుకున్నాయి. ఢిల్లీలో 73వ గణతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం రాష్ట్రపతితోపాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీలు రిపబ్లిక్ డే వేడుకలను ప్రారంభించారు. రాజ్‌పథ్‌లో గణతంత్ర పరేడు జరిగింది. ఈ పరేడులో దేశ సైనిక సామర్థ్యాన్ని చెప్పేలా ఘనంగా సాగింది. భారత వాయుసేన విన్యాసాలు, వివిధ రాష్ట్రాల శకటాలతో పరేడ్ సాగింది. దేశంలో విశిష్ఠ సేవలందించిన వారికి రాష్ట్రపతి పురస్కారాలను ప్రదానం చేశారు. ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చిన జమ్మూకశ్మీర్ ఏఎస్‌ఐ బాబురామ్‌కు అశోక్ చక్ర పురస్కారాన్ని ఆయన కుటుంబసభ్యులకు రాష్ట్రపతి అందజేశారు. లెఫ్టినెంట్ జనరల్ విజరు కుమార్ నేతృత్వంలో సైనికుల గౌరవ వందనంతో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విశిష్ట సేవలందించిన వారికి రాష్ట్రపతి పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌పథ్‌లో గణతంత్ర పరేడ్ ప్రారంభమైంది. దేశ సైనిక సామర్థ్యాన్ని చాటి చెప్పేలా పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. వాయుసేన విన్యాసాలు, శకటాల ప్రదర్శనతో ఆద్యంతం పరేడ్ ఆకట్టుకుంటోంది. మొదటిసారిగా భారత వాయుసేనకు చెందిన 75 విమానాల విన్యాసాలు జరగనున్నాయి. ఇందులో పాత విమానాలతో పాటు ఆధునిక్ర ÷టైర్ జెట్‌లు అయిన రఫేల్, సుఖోయ్, జాగ్వార్ వంటివి ప్రదర్శించారు. అయితే సాధారణంగా ప్రతి ఏటా ఉదయం 10 గంటలకు పరేడ్‌ను ప్రారంభిస్తారు. అయితే ఈసారి ఢిల్లీలో వాతా వరణ పరిస్థితుల దృష్ట్యా అరగంట ఆలస్యం గా ప్రారంభమైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఈ ఏడాదికి 75ఏళ్లు పూర్తికా నుంది. ఈ సందర్భంగా 'ఆజాదీ కా అమృత్ మహౌత్సవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే 73వ గణతంత్ర వేడుకల్లో పలు ప్రత్యేకతలు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్త పోటీల నుంచి ఎంపిక చేసిన 480 బృందాలతో సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరోనా నిబంధనల మేరకు పరిమిత సంఖ్యలోనే ఆహుతులకు ఆహ్వానాలు అందాయి. కేంద్రమంత్రులు, అదికారులు పాల్గొన్నారు.

# ఎపిలో ఘనంగా గణతంత్ర వేడుకలు





విజయవాడ: విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. కోవిడ్ నేపథ్యంలో విజిటర్స్‌కు అనుమతి

### ఉగాది నుంచి 26 కొత్త జిల్లాల్లో పరిపాలన
### గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



నిరాకరించారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రసంగించారు. 'నవరత్నాల ద్వారా అభివృద్ధి ఫలాలు అందరికి అందుతున్నాయి. డీబీటి ద్వారా ఇప్పటి వరకు 1,67,798 కోట్లు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు గవర్నర్ పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు క్షేత్ర స్థాయిలో విత్తన, ఎరువుల సేవలు అందిస్తున్నట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు రూ.19,126 కోట్ల రైతు భరోసా ద్వారా ఆర్థిక సాయం అందించినట్టు గవర్నర్ పేర్కొన్నారు. అమూల్ పాల వెల్లువ ద్వారా 9,899 పాల కేంద్రాల ద్వారా పాల సేకరణ చేస్తున్నట్టు తెలిపారు. రూ.3,177 కోట్ల వ్యయంతో 4 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం ప్రభుత్వం చేపట్టింది.

విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యం

'విద్యారంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. విద్యను భవిష్యత్‌కు పాస్ పోర్టుగా ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు రూ. 34,619 కోట్లు వ్యయం చేసింది. మనబడి నాడు-నేడు కింద కొత్తగా స్కూళ్లు, కాలేజీలు అభివృద్ధి చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో విద్యను తీసుకొచ్చారు. పేద విద్యార్థులకు బాసటగా జగనన్న అమ్మఒడి పథకాన్ని తీసుకొచ్చారు. జగనన్న విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన,గోరుముద్ద పథకాల ద్వారా విద్యార్థులకు ఎంతో లబ్ధి చేకూరుతోంది.

జనవరి 21 నాటికి 100 శాతం మొదటి డోస్ వ్యాక్సిన్

ఆరోగ్య పరిరక్షణ కు గ్రామ స్థాయిలో 10,032 వైఎస్సార్ క్లినిక్‌లు, ఏర్పాటు చేసింది. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నైలలోని 138 ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ పథకాన్ని అందిస్తున్నాం. కోవిడ్ నియంత్రణలో భాగంగా ఇప్పటి వరకు 3.2 కోట్ల నిర్ధారణ పరీక్షలు చేసింది. రాష్ట్రంలోనే పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశాం. పడకలు, ఐసీయూ సౌకర్యం, ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తున్నాము. జనవరి 21 నాటికి 100 శాతం మొదటి డోస్ వ్యాక్సిన్ పూర్తి అయ్యింది. 15-18 ఏళ్ల వయసు ఉన్న వారికి 93 శాతం మేర వ్యాక్సిన్ పూర్తి చేశారు. ఆక్వా రైతులకు నాణ్యమైన సీడ్ అందిస్తున్నాం. మేనిఫెస్టోలో ఇచ్చిన 95 శాతం హామీలను నెరవేర్చాం. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది' అని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.

ఉగాది నాటికి కొత్త జిల్లాలు

ఉద్యోగుల సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్యత. 11వ పీఆర్సీలో భాగం గా 23 శాతం పీఆర్సీని ప్రభుత్వం ప్రకటించింది. ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచింది. సంక్షేమ ఫలాలు పేద ప్రజలతో పాటు ఉద్యోగులకు చెందాల్సిన అవసరం ఉంది. 13 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఉగాది నాటికి కొత్త జిల్లాలు ఏర్పడుతాయి. రెండు జిల్లాలు ప్రత్యేకంగా గిరిజన ప్రాంత జిల్లాలుగా ఉంటాయి. సమీకృత అభివృద్ధి కోసం, పౌర సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు కొత్త జిల్లాలు ఏర్పాటు చేసింది.

# ఏపీలో ప్రతిపాదిత కొత్త జిల్లాలు.. వాటి రాజధానులు ఇవే..

ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న 13 జిల్లాల స్థానంలో 26 జిల్లాలు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి ఇవ్వాల నోటిఫికేషన్ విడుదల కానుంది.ఉగాది నాటికి మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంతో.. ఏయే పేర్లతో వాటిని ఏర్పాటు చేయబోతున్నారన్న ఆసక్తి ప్రజల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వాటి పేర్లను విడుదల చేసింది. వీటిలో




అల్లూరి సీతారామరాజు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీరామారావు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి వంటి పేర్లు కూడా ఉన్నాయి.

జిల్లా పేరు.. రాజధాని పేరు

శ్రీకాకుళం ? శ్రీకాకుళం విజయనగరం ? విజయనగరంమన్యం జిల్లా ? పార్వతీపురం అల్లూరి సీతారామరాజు ? పాడేరువిశాఖపట్టణం ? విశాఖపట్టణంఅనకాపల్లి ? అనకాపల్లి తూర్పుగోదావరి ? కాకినాడకోనసీమ ? అమలాపురంరాజమహేంద్రవరం ? రాజమహేంద్రవరంనరసాపురం ? భీమవరంపశ్చిమ గోదావరి ? ఏలూరుకృష్ణా ? మచిలీపట్నంఎన్‌టీఆర్ జిల్లా ? విజయవాడగుంటూరు ? గుంటూరుబాపట్ల ? బాపట్లపల్నాడు ? నరసరావుపేటప్రకాశం ? ఒంగోలుఎస్‌పీఎస్ నెల్లూరు ? నెల్లూరు కర్నూలు ? కర్నూలునంద్యాల ? నంద్యాలఅనంతపురం ? అనంతపురంశ్రీ సత్యసాయి జిల్లా ? పుట్టపర్తివైఎస్సార్ కడప ? కడపఅన్నమయ్య జిల్లా ? రాయచోటిచిత్తూరు ? చిత్తూరుశ్రీ బాలాజీ జిల్లా ? తిరుపతి

# పరిపాలన సౌలభ్యం కోసమే కొత్త జిల్లాలు

### మంత్రి అవంతి



విశాఖపట్నం జనవరి 26 విశాఖ నగర వైస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రి అవంతి శ్రీనివాస్‌తో పాటు తిప్పల నాగిరెడ్డి, వరుదు కళ్యాణి, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, నియోజకవర్గ సమన్వయ కర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. జాతీయ జెండాను మంత్రి అవంతి శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిందన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి విశాక రావాలంటే ఐదు గంటల సమయం పడుతుందన్నారు.కొత్త జిల్లాలు ఏర్పాటు వలన రెండు గంటల లోపే కొత్త జిల్లాలకు చేరుకోవచ్చని మంత్రి అన్నారు. అన్ని జిల్లాలకు మౌలిక వసతులను త్వరలోనే సమకూరుతాయన్నారు. గతంలో చాలా మంది కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని అనుకున్నారు కానీ అది సాధ్యం కాలేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారంటే చేసి చూపిస్తారని మంత్రి అన్నారు. జిల్లాలు ఎక్కువుగా చేయడం వలన కేంద్రం నుంచి నిధులు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని మంత్రి వివరించారు. ముందు చూపుతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారని మంత్రి పేర్కొన్నారు.

# కోనసీమ జిల్లాకు బాలయోగి పేరు పెట్టండి: ముద్రగడ

తూర్పుగోదావరి జనవరి 26 : రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన కోనసీమ జిల్లాకు బాలయోగి పేరు పెట్టాలని సీఎం జగన్‌రెడ్డికి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. కొత్త జిల్లాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిసిందని ఆయన పేర్కొన్నారు. తూర్పు లేదా పశ్చిమగోదావరిలో ఒక జిల్లాకి డా.అంబేద్కర్ పేరు పెట్టాలని ఆయన కోరారు. ఏదో ఒక జిల్లాకి శ్రీకృష్ణదేవరాయలు పేరు పెట్టాలని ముద్రగడ విజ్ఞప్తి చేశారు. అమలాపురం కేంద్రంగా కోనసీమ జిల్లాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలను చేర్చారు. రామచంద్రాపురం, మండపేట, అమలాపురం, రాజోలు, గన్నవరం, కొత్తపేట, ముమ్మిడివరం నియోజకవర్గాలు ఉన్నాయి. అమలాపురం, రామచంద్రాపురం అనే రెండు రెవెన్యూ డివిజన్లు ఉంటాయి. దాదాపు 24 మండలాలు ఉండనున్నాయి.



# రాష్ట్ర పరువు తీసేందుకు ఎస్ఈబీ ఆరాటం: జయప్రకాష్ వెంచర్స్ కోఆర్డినేటర్



విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ పరువు తీసేందుకు ఏఎస్ఈబీ అధికారులు ఆరాట పడుతున్నారని జయప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ స్టేట్ కోఆర్డినేటర్ లోకేష్ ఆరోపించారు. జగ్గయ్యపేట మండల పరిధిలో పట్టుకున్న ఇసుక లారీలపై లోకేష్ స్పందించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని బలుసుపాడు తక్కెళ్ళపాడు గ్రామాలకు వే బిల్లులతో ఇసుక రవాణా చేస్తున్న లారీలను అక్రమంగా నిలిపివేశారని ఆయన ఆరోపించారు. తెలంగాణ సరిహద్దుకు ఆరు కిలోమీటర్ల దూరంలో వాహనాలను సీజ్ చేసి ఆ వాహనాలు తెలంగాణ పోతాయని ఎలా చెబుతున్నారని అధికారులను ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లోని పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే ఇసుక సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోకి ఇసుకను పంపేందుకు కాదని ఆయన పేర్కొన్నారు. అధికారులు విచక్షణ కోల్పోయి అక్రమంగా లారీలను సీజ్ చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

# పోలీయో పోరాటయోధుడికి పద్మశ్రీ

విశాఖపట్నం విశాఖ నగరానికి చెందిన ప్రముఖ వైద్యుడు సుంకర వెంకట ఆదినారాయణరావుకు పద్మశ్రీ పురస్కారం లభించింది.పోలియో వ్యాధితో బాధపడే వ్యక్తుల పాలిట ఆత్మబంధువుగా పేరు సంపాదించుకున్న ఆదినారాయణ ఇప్పటివరకు మూడు లక్షలకుపైగా శస్త్ర చికిత్సలు చేశారు. దేశవ్యాప్తంగా ఆయన 989 వైద్య శిబిరాలు నిర్వహించారు.పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఆదినారాయణ అక్కడే పాఠశాల, ఇంటర్ చదువు పూర్తిచేసి...1960లో ఆంధ్ర వైద్య కళాశాలలో ఎంబీబీఎస్‌లో చేరారు.

# దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేష్

అమరావతి: 73వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భారత దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వాన్ని నడిపే వారికి అధికారం అన్నది రాజ్యాంగం ప్రసాదించిన భిక్ష అని అన్నారు. అది మరచి ఆకాశం నుంచి దిగొచ్చినట్టు విర్రవీగుతూ... స్వార్థం కోసం తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే... వారికి సరైన గుణపాఠం చెప్పే శక్తిని కూడా ప్రజలకు ఇదే రాజ్యాంగం ఇచ్చిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతల దార్శనికత అలాంటిదని, రాజ్యాంగ పరిరక్షణ భారత పౌరులుగా మన బాధ్యతని అన్నారు. ఆ బాధ్యతను సదా నిర్వహిస్తూ... ప్రజాస్వామ్యానికి అండగా ఉండేందుకు మనందరం కృషి చేద్దామని లోకేష్ పిలుపిచ్చారు.



# రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

అమరావతి జనవరి 26 : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్విట్టర్ వేదికగా రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ.. రక్షణగా నిలిచే రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజని అన్నారు. రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయితే... అది ప్రజలకు తీరని నష్టం చేసినట్లేన న్నారు. రాజ్యాంగ నియమాలు అపహా స్యం అవుతున్న వేళ ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉద్యమించాలని పిలుపిచ్చారు.

# సంపాదకీయం

గురువారం 27 జనవరి 2022

## మేము సైతం దేశ రక్షణలో....

వైద్యం కోసం కాకుండా... షార్ట్ సర్వీస్ కమిషన్ ద్వారా ఆర్మీలోకి మహిళలు మొట్టమొదట ప్రవేశించి 30 సంవ త్సరాలు అవుతోంది. 1992లో తొలి మహిళా ఆర్మీ ఆఫీసర్లు సర్వీసులోకి అడుగుపెట్టారు. అలా మొదలై ఈ దేశపు మహిళలు దేశ రక్షణ రంగంలో బలంగా కాలుమోపేందుకు... న్యాయమైన తమ హక్కులను సాధించుకునేందుకు ఇప్పుడు వీలు పడింది. అంటే, ఇంత సమయం కావాల్సి వచ్చిందన్న మాట. సుప్రీం కోర్టు గత ఏడాది ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు పుణ్యమా అని నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ) తలుపులు ఇప్పుడు మహిళలకూ బార్లా తెరుచుకున్నాయి. ఎన్‌డీఏలో సీట్ల కోసమే కాకుండా... ఆర్మీ తదితర సర్వీసుల్లోనూ పర్మనెంట్ కమిషన్ కోసమూ ఇప్పుడు మహిళలు పోటీ పడవచ్చు. యుద్ధరంగంలోనూ దిగేందుకు మార్గం సుగమ మైంది. ఈ జనవరి 15వ తేదీ నిర్వహించిన ఆర్మీ డే నిజంగా సంబరాలు చేసుకోవాల్సిన దినమే. త్రివిధ దళాల్లో మహిళల పాత్ర పెరిగే దిశగా ఇంకో ముందడుగు వేశాం మరి! నిజానికి సైనిక బలగాల కూర్పులో గుణాత్మక, పరిమా ణాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం ఈ రోజు ఉన్న పరి స్థితులకు చాలా అవసరం కూడా! లీగల్, ఎడ్యుకేషన్ కోర్‌లతో పాటు 2008 నుంచి మహిళలు పర్మినెంట్ కమిషన్ ఆఫీసర్లుగా నియమితులవుతున్నా, 2020 నుంచి ఇది ఇంకో ఎనిమిది యుద్ధేతర రంగాలకు విస్తరించినా, మహిళల భాగస్వామ్యం పెద్దగా పెరిగిందేమీ లేదు. ఇండియన్ ఆర్మీలో వైద్య సేవల విభాగాన్ని మినహాయిస్తే 2020 నాటికి మహిళల శాతం కేవలం మూడు మాత్రమే. అగ్రరాజ్యం అమెరికాలో ఇది 16 శాతం వరకూ ఉంటే, ఫ్రాన్స్‌లో 15 శాతం, రష్యా, బ్రిటన్‌లలో పది శాతం వరకూ ఉ ందిఆర్మీలో మహిళల భాగస్వామ్యం పెరగడం చాలా రకా లుగా ప్రయోజనకరం. ముందుగా చెప్పుకోవాల్సింది ఆఫీసర్ల కొరత! ఆర్మీలో 7,476 మంది ఆఫీసర్ల కొరత ఉందని నెల రోజుల క్రితం దేశ రక్షణ శాఖ సహాయ మంత్రి స్వయంగా రాజ్యసభలో తెలిపారు. యువత ఆర్మీలో చేరేందుకు కొంత విముఖత చూపుతుండటం ఈ కొరతకు కారణం. గతంలో మాదిరిగా ఆర్మీ అధికారుల సంతానం కూడా సర్వీసుల్లోకి చేరడం తగ్గిపోతోంది. కొన్ని దశాబ్దాలుగా వీరు ఇతర కార్పొరేట్ ఉద్యోగాల్లోకి చేరిపోతున్నారు. అయితే ఇప్పుడు ఆడపిల్లలకూ పర్మనెంట్ కమిషన్ లభించే అవకాశం ఏర్పడినందున చాలామంది ఆఫీసర్ల కుమార్తెలు ఈ వృత్తిని ఎంచుకునే అవకాశాలున్నాయి. ఈ మార్పుతో ఆర్మీలో చిలిపి తనం పేర ఇప్పటివరకూ కొనసాగుతూ వస్తున్న పురుషాధిక్య భావజాలం కూడా కొంతమేరకైనా తగ్గే అవకాశం ఉంది.కొన్నేళ్ల క్రితం ఓ ఆర్మీ ఉ న్నతాధికారిని ఇంటర్వ్యూ చేసిన ప్పుడు ఆర్మీలోకి మహిళలు చేరడంపై పరోక్షంగా తన అభిప్రా యాలను ఆయన కుండబద్దలు కొట్టాడు. ఒకానొక సంద ర్భంలో వేరెవరూ లేకుండా ఒక పురుష, మహిళ ఆర్మీ అధికారులిద్దరే బేస్ క్యాంప్‌లో ఉండాల్సిన పరిస్థితిని తాను ఉ ద్దేశపూర్వకంగా తప్పించానని చెప్పుకొచ్చాడు. కొంత కాలం తరువాత ఈ విషయం ఆ మహిళా ఆఫీసర్‌కు తెలిసి, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందట. అయితే దాని ప్రభావం ఈ ఆర్మీ ఆఫీసర్‌పై ఏమీ పడలేదు. ఉన్నతాధికారి చర్య తనపై ఆయనకున్న అపనమ్మకానికి ప్రతీక అని మహిళా అధికారి వాపోయింది. కానీ ఆర్మీ నైతిక విలువలకు ఇదో తార్కాణమని ఆ ఉన్నతాధికారి తన చర్యను సమర్థించుకున్నాడు.2020 ఫిబ్రవరిలో పురుషులతో సమానంగా మహిళలకూ కమాండ్ స్థానాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్పుడు, మహిళలకు అలాంటి పాత్రలు ఇవ్వడంపై మిలటరీ వ్యక్తం చేసిన అభ్యంతరాలన్నింటికీ చెక్ పెట్టినట్లు అయ్యింది. ఆదేశాలు జారీ చేసే స్థానాన్ని మహిళలకు ఇవ్వడం ఆచరణ లోనూ, సంస్కృతీ సంప్రదాయల పరంగానూ సరికాదన్న అభ్యంతరం దుర్విచక్షణతో కూడినదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏది ఏమైతేనేం. మహిళలు ఇప్పుడు యుద్ధ రంగం లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఈలోపు వారు మరి కొన్ని అడ్డంకులను అధిగమించాల్సి ఉంది. ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం. నరవాణే ఇటీవల ఎన్‌డీఏ పెరేడ్‌ను సమీక్షిస్తూ చెప్పిన మాటలు గుర్తు చేసుకోవాలి. ఆర్మీలో మహిళల ప్రవేశా నికి సంబంధించి సుప్రీం తీర్పును ఆయన శ్లాఘించారు. ఆర్మీలో లింగ సమానత్వానికి ఇది దారి తీస్తుందని స్పష్టం చేశారు. "ఇంకో 40 ఏళ్ల తర్వాతైనా.. వాళ్లు ఇప్పుడు నేనున్న స్థానంలో ఉంటారు" అని నరవాణే వ్యాఖ్యానించడం స్త్రీలకు భరోసానిచ్చే విషయమే. ఆర్మీ చీఫ్ స్థానానికి ఒక మహిళ ఎదిగేందుకు మరో నలభై ఏళ్లు పడుతుందో, లేదో చెప్పలేము కానీ.. ఆర్మీ కుటుంబం నుంచి వచ్చిన నేను మాత్రం నాలుగేళ్ల తర్వాత ఎన్‌డీఏ పాసింగ్ అవుట్ పెరేడ్‌ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని మాత్రం చెప్పగలను. పురుష లతో సమానంగా యుద్ధరంగంలోకి దూకేందుకు సిద్ధంగా ఉన్న మహిళ ఆర్మీ ఆఫీసర్ల కళ్లల్లో రేపటిపై విశ్వాసం, భుజ స్కంధాలపై ఆర్మీ చిహ్నాలు చూడడం గర్వకారణం కూడా!

# గుప్తా వెనుక ఎవరున్నారు?

ఒంగోలు, జనవరి 26, (న్యూస్ పల్స్)ఎక్కడైనా బావే.. కానీ వంగతోట కాడ కాదంటారు. అలాగే ఎక్కడైనా బావే.. కానీ రాజకీయంగా కాదంటారు టీటీడీ బోర్డ్ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి. తన బావ బాలినేని శ్రీనివాసరెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనేందుకు టీటీడీ బోర్డ్ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఎంత చేయాలో అంత చేస్తున్నారనే టాక్ అయితే ప్రకాశం జిల్లాలో యమ స్పీడ్‌గా నడుస్తోందీ. శత్రువుకు శత్రువు.. మనకు మిత్రుడు అనే కాన్సెప్ట్‌ను ఎంచుకున్న వైవీ సుబ్బారెడ్డి.. ఆ దిశగా తనదైన స్టైల్‌లో ముందుకు వెళ్తున్నారని సమాచారం. ఆ క్రమంలో ఒంగోలుకు చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుబ్బారావు గుప్తాను ఇటీవల తెరపైకి తీసుకు వచ్చి.. తిరుమల వెంకన్న సాక్షిగా నీకు అండ.. దండ.. నేను ఉన్నానంటూ అతడికి వైవీ సుబ్బారెడ్డి భరోసా ఇచ్చారనే టాక్ అయితే ఒంగోలు మహానగరంలో చక్కర్లు కొడుతోంది. అందులో భాగంగానే టీటీడీ బోర్డు చైర్మన్ వారి ఆశీస్సులతోనే సుబ్బారావు గుప్తా... అలా ఇలా కాదు.. ఓ రేంజ్‌లో మీడియా సాక్షిగా ప్రెస్ మీట్లు పెట్టి మరీ చెలరేగిపోతున్నారని తెలుస్తోందీ. గతేడాది డిసెంబర్ 12న వైవీ సుబ్బారెడ్డి బావ.. మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఒంగోలులో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగన్ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాల వల్ల.. భవిష్యత్తులో తామంతా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ సుబ్బారావు గుప్తా చేసిన వ్యాఖ్యలు.. మంత్రి బాలినేని వాసన్న మనస్సులో అలజడిని రేపాయి. దీంతో బాలినేని వాసన్న గ్యాంగ్ రంగంలోకి దిగి.. ప్రాణ భయంతో గుంటూరులో దాక్కున్న సుబ్బారావు గుప్తాపై వాసన్న రైట్ హ్యాండ్ సుభానీ దాడి చేసి.. మోకాళ్ల మీద కూర్చోబెట్టి క్షమాపణలు చెప్పించడం.. ఆ తర్వాత మంత్రి బాలినేని స్వయంగా సుబ్బారావు గుప్తాకు కేకు తినిపించడం వరకు మొత్తం ఎపిసోడ్ వీడియో అంతా సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. అయితే ఈ దాడిపై ఆర్యవైశ్య సంఘాలు ముక్త కంఠంతో ఖండించాయి. అయినా జగన్ పార్టీకి జరగాల్సిన నష్టమంతా అప్పటికే జరిగిపోయిందీ. కానీ ఈ ఎపిసోడ్ మొత్తంలో దెబ్బలు తిని బాధితుడిగా మారిన సుబ్బారావు గుప్తా మాత్రం జనంలో హీరో అయ్యారు. ఆ తర్వాత సుబ్బారావు గుప్తా.. విజయవాడ వేదికగా ఆర్య వైశ్య సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం... రాష్ట్రమంతా పర్యటించి... తనపై జరిగిన దాడిని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్తానని ప్రకటించడం.. అందులో భాగంగా స్వయంగా ఆయన ప్రెస్ మీట్లు పెట్టి.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు ముఖ్యంగా మంత్రుల తీరును బహిరంగంగానే ఎండగట్టడం.. తమ ఎమ్మెల్యే, మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మంచి నాయకుడు, కమలహాసన్‌లా మంచి నటుడంటూ కితాబు ఇవ్వడం.. ఆయన వద్దకు వచ్చి.. క్లాసులు చెప్పించుకోవాలంటూ మంత్రి కొడాలి నానికీ సుబ్బారావు గుప్తా మీడియా సాక్షిగా సూచించడం.. 2024 ఎన్నికల్లో గుడివాడ నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో దిగుతానంటూ.. బల్లగుద్దీ మరీ సుబ్బారావు గుప్తా ప్రకటించడం.. ఈ మొత్తం వ్యవహారమంతా.. బాలినేని వాసన్న బావమరిది టీటీడీ బోర్డ్ చైర్మన్ వైవీ సుబ్బరెడ్డి కనుసన్నల్లోనే జరుగుతోందనే టాక్ అయితే ప్రకాశం జిల్లాలోనే కాదు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా వైరల్ అవుతోంది. గతేడాది డిసెంబర్ 12వ తేదీ వరకు జగన్ పార్టీలో ఓ సాధారణ కార్యకర్తగా ఉండడమే కాకుండా.... మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అంటే భయం భక్తి కలిగిన ఓ పార్టీ కార్యకర్తగా... మంత్రి బాలినేని ముఖ్య అనుచరుడుగా ఉండి.. బయట ప్రపంచానికి అంతగా తెలియని.. ఈ సుబ్బారావు గుప్తా.. జస్ట్ 50 అంటే 50 రోజుల్లో ఇంతగా.. ఇంతలా ధైర్యంగా అధికార పార్టీ మంత్రులనే టార్గెట్ చేస్తూ వారిపై ఇలా చెలరేగిపోవడం వెనక కచ్చితంగా పెద్దల హస్తం తప్పకుండా ఉందని ఆర్య వైశ్య సంఘం నేతలు గుసగుసలాడుకుంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఏదీ ఏమైనా ఈ సుబ్బారావు గుప్తా వెనక ఉన్నది ఏవరన్నదీ మాత్రం ఆ దేవదేవుడు తిరుమల వెంకన్నకే ఎరుక అని సోషల్ మీడియాలో అయితే కామెంట్లు వస్తున్నాయి. అయితే 2014 ఎన్నికల్లో ఒంగోలు ఎంపీగా వైయస్ఆర్ సీపీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి గెలవగా.. అదే ఎన్నికల్లో అదే అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బాలినేని శ్రీనివాసరెడ్డి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పటికే ఈ బావ, బావమరుదుల మధ్య గ్యాప్ ఉంది. ఆ తర్వాత వీరిద్దరి మధ్య దూరం చాలా చాలా బాగా పెరిగిందీ. ఒకానొక సమయంలో వీరి మధ్య ఏర్పాడిన గ్యాప్ తగ్గించేందుకు నాటి ప్రతిపక్షనేత వైయస్ జగన్ జోక్యం చేసుకున్న ఫలితం లేకపోయిందని ఆ పార్టీ నేతలే ఇప్పటికీ చెప్పుకుంటారన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ క్రమంలోనే వైవీ సుబ్బారెడ్డికి టీటీడీ బోర్డు చైర్మన్ పదవి కట్టబెట్టేటట్లు.. బాలినేని శ్రీనివాసులు రెడ్డికి ఒంగోలు ఎమ్మెల్యే సీటు ఇచ్చి గెలిపించేటట్లు.. ముందుగానే వైయస్ జగన్ సాక్షిగా వీరిద్దరి మధ్య ఓ డీల్ అయితే గతంలోనే కుదిరిందనే టాక్ ప్రకాశం జిల్లా సరిహద్దులోని గిద్దలూరులో సైతం ప్రచారంలో ఉంది. మరి మంత్రి బాలినేని వారికి ఇంతలా చెక్ పెట్టేందుకు వైవీ సుబ్బారెడ్డి వారు కాకుంటే ఇంకెవరైనా ఉండి ఉంటారా? అని ప్రకాశం జిల్లా వాసులు ఆలోచిస్తున్నారు.

# తగ్గిన ఆర్టీసీ చార్జీలు



విజయవాడ, జనవరి 26, (న్యూస్ పల్స్)పండుగ సమయాల్లో 50 శాతానికి పైగా ఛార్జీలు వసూలు చేసే ఏపీ ఎస్ ఆర్టీసీ అధికారులకు అన్ సీజన్లో ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. విజయవాడ ? హైదరాబాద్ మధ్య తిరిగే వివిధ బస్సులకు ఛార్జీలు తగ్గించారు. విజయవాడ– హైదరాబాద్ మధ్య ఛార్జీలు తగ్గించాలని నిర్ణయించారు. ఇంద్ర, అమరావతి, గరుడ, నైట్ రైడర్, వెన్నెల స్లీపర్ బస్సుల్లో 20 శాతం వరకు ఛార్జీలు తగ్గిస్తామని ఆర్ఎం యేసు దానం తెలిపారు.విజయవాడ మీదుగా హైదరాబాద్ వెళ్లేవారు ఆదివారం. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్ళవారు శుక్రవారం మినహా మిగతా రోజుల్లో ఈ రాయితీ పొందవచ్చు. విజయవాడ, మచిలీపట్నం, గుడివాడ, ఆటోనగర్ డిపోల బస్సుల్లో ప్రయాణించేవారికి ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ ఫిబ్రవరి 28 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. గుడివాడ నుండి బీహెచ్ఈఎల్‌కు ఇంద్ర బస్సులో ఛార్జీ రూ.610 వుండగా రాయితీ వర్తించడం వల్ల ఆ ఛార్జీ రూ.555 కు తగ్గనుంది. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు అమరావతి బస్సు ఛార్జీ ప్రస్తుతం రూ.650 కాగా రాయితీ ద్వారా కేవలం రూ.535కి ప్రయాణించవచ్చు. గరుడ బస్సు టికెట్ రూ.620 వుండగా.. రాయితో రూ.495కు లభిస్తుంది. వెన్నెల స్లీపర్ బస్సుకు రూ.730 వసూలు చేస్తుండగా దాని ధర రూ.590కి తగ్గుతుంది.

# అచ్చం మనుషుల్లానే..జింక

తిరుమల, జనవరి 26, (న్యూస్ పల్స్) నవమాసాలు మోసి ఓ బిడ్డకు జన్మనివ్వడం పునర్జన్మతో సమానం. ప్రాణం పోయేంత నొప్పులను పంటి బిగువన భరించే తల్లి.. పండంటి బిడ్డను చూసుకొని ఆనందబాష్పాలు రాలుస్తుంది. ఇది కేవలం మనుషులకే కాదు జంతువులకూ వర్తిస్తుంది. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతూ.. తన ఊపిరి పోతున్నా తన ప్రతిరూపాన్ని ఈ లోకానికి పరిచయం చేయడం ఓ పోరాటం. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఓ జింక.. ఆ నొప్పిని మించిన ప్రసవవేదనతో ఓ జీవికి ప్రాణం పోసింది. తన బిడ్డను కళ్లారా చూసుకొని ఈ లోకం వీడింది.తిరుమల ఘాట్ రోడ్డులో సోమవారం చోటు చేసుకున్న ఈ ఘటన భక్తులను కంటతడి పెట్టించింది. వివరాల్లోకెళ్తే.. తిరుమల నుంచి తిరుపతికి వెళుతున్న పరకామణి బస్సు మొదటి ఘాట్ రోడ్డులో వెళ్తుండగా ఓ జింక అమాంతం రోడ్డు మీదకు ఎగిరి దూకింది. ఊహించని ఘటనతో డ్రైవర్ తేరుకునేలోపే జింకను బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో జింకకు తీవ్ర గాయాలయ్యాయి. అయితే కడుపుతో ఉన్న ఆ జింక తన ప్రాణం పోతున్నా ఓ పిల్లకు జన్మనిచ్చి తుదిశ్వాస విడిచింది. అక్కడున్న భక్తులు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో జూ క్యూరేటర్ హిమశైలజతో మాట్లాడి జింక పిల్లను ఆమెకు అప్పగించారు. మరణించిన జింకను పోస్టుమార్టం కోసం వెటర్నరీ కళాశాలకు తరలించారు. మనుషుల్లానే జింకలు కూడా 7 నుంచి 9 నెలల వ్యవధిలో పిల్లలకు జన్మనిస్తాయి. ఈ పిల్లలను తల్లి జింక సుమారు రెండేళ్లపాటు కంటికి రెప్పలా కాపాడుకుంటుంది. పురుడు సమయంలో తల్లి జింక ఏకాంతంగా ఉంటుంది. బిడ్డకు జన్మనివ్వగానే తల్లి జింక దాన్ని నాలుకతో శుభ్రం చేసి ఆ వెంటనే పాలు పడుతుంది. ఈ మొత్తం ఘటనకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమాల్లో వీక్షించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి చలించిపోయారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా టీటీడీ అధికారులకు సూచనలు చేస్తామని తెలిపారు.

# ఉద్యోగులను దారిలోకి తెచ్చుకునేందుకేనా?

## అశోక్ బాబుపై కేసు

విజయవాడ, జనవరి 26, (న్యూస్ పల్స్)అశోక్ బాబు. ప్రస్తుతం టీడీపీ ఎమ్మెల్సీ. గతంలో ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్షుడు. సమైక్యాంధ్ర ఉద్యమంలో ఉద్యమంలో ముందు వరసలో నిలబడ్డారు. గతంలో అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ ( ఏసీటీఓ)గా విధులు నిర్వర్తించి రిటైర్ అయ్యారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచీ టీడీపీ వాయిస్ ను పలు వేదికలపై సమర్థంగా వినిపిస్తున్న నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు అశోక్ బాబు.అయితే.. అశోక్ బాబుపైన ఇప్పుడు కేంద్రం ఆధీనంలో పనిచేసే సీఐడీ విభాగం కేసు నమోదు చేయడం వార్తల్లోకి ఎక్కింది. ఆయనపై సెక్షన్ 477o,465,420 కింద సీఐడీకేసు నమోదు చేసింది. అశోక్ బాబు గతంలో ఏసీటీఓగా పనిచేసే సమయంలో బీకాం చదవక పోయినా చదివినట్టు తప్పుడు సమాచారం ఇచ్చారనేది సీఐడీ మోపిన అభియోగం. తన సర్వీసు రికార్డు లేకుండానే అశోక్ బాబు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపణ వచ్చింది. రికార్డులు ట్యాంపరింగ్ చేసిన అశోక్ బాబు తప్పుడు సమాచారం ఇచ్చారని మెహర్ కుమార్ అనే ఉద్యోగి అశోక్ బాబుపై గత ఏడాది లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు.దీంతో స్పెషల్ చీఫ్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ నుంచి నివేదిక తెప్పించుకున్న లోకాయుక్త 2021 ఆగస్టులో అశోక్ బాబు కేసును సీఐడీకి అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది. అశోక్ బాబు విషయంలో తీసుకున్న చర్యల గురించి తమ దృష్టికి తీసుకురావాలని లోకాయుక్త తన ఆర్డర్లో పేర్కొంది.అశోక్ బాబు తప్పుడు సమాచారం ఇచ్చారని జాయింట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్స్ గీతామాధురి సీఐడీకి ఫిర్యాదు చేశారు. బీకాం చదవకపోయినా నకిలీ సర్టిఫికెట్లు సమర్పించారనే అభియోగంపై అశోక్ బాబుపై కేసు నమోదు చేసినట్లు సీఐడీ అధికారులు పేర్కొన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యే ఎన్నికల అఫిడవిట్ లో కూడా గ్రాడ్యుయేట్ అని పేర్కొన్నారనే అభియోగం కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఏళ్ల తరబడి ఉద్యోగం చేసి, ఎన్జీఓ సంఘం అధ్యక్షుడిగా పనిచేసి, రిటైరైన అశోక్ బాబుపై ఇప్పుడు కేసు నమోదు చేయడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

రిటైరైన తర్వాత టీడీపీలో చేరిన అశోక్ బాబు ఏ అంశంపైనైనా జగన్ రెడ్డి సర్కార్ పై విరుచుకుపడుతూనే ఉంటారు. అలాంటి అశోక్ బాబుపై ఇన్నేళ్ల తర్వాత సీఐడీ కేసు నమోదు చేయడమేంటని అంటున్నారు. అకోశ్ బాబుపై లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన మెహర్ కుమార్ వెనుక ఏ శక్తులు ఉన్నాయో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అశోక్ బాబు నిజంగా తప్పుడు సర్టిఫికెట్లు సమర్పించి ఉంటే ఎందుకు అప్పుడే చర్యలు తీసుకోలేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇప్పుడెందుకు అశోక్ బాబును టార్గెట్ చేశారనే సమాధానం అందని ప్రశ్న. టీడీపీ నేతలు ఒక్కొక్కరిని కేసులు, అరెస్టులు, నిర్బంధాలతో వేధిస్తున్న వైసీపీ సర్కార్ కు అశోక్ బాబుపై కేసుల విషయంలో ఏమైనా ప్రమేయం ఉండి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఎదురు తిరుగుతున్న పీఆర్సీ లెక్కలు

విజయవాడ, జనవరి 26, (న్యూస్ పల్స్)పది వేల కోట్లు కాదు, జస్ట్ ఓ పది రూపాయలు జీతం పెంచుతామంటే వద్దనే పిచ్చోళ్ళు ఎవరైనా ఉ ంటారా? మా జీతాలు పెంచితే ఒప్పుకోమని, పాత జీతాలే కావాలని పట్టు పట్టే అమాయక చక్రవర్తులు ఎక్కడైనా ఉంటారా? జీతాలు పెంచినందుకు యజమాన్యం మీద కోపగించి సమ్మెకు వెళ్ళే మూర్ఖులు ప్రపంచం మొత్తంలో ఎక్కడైనా, ఏ మూలనైనా ఉంటారా? ఉండరు, అనుకుంటాం .. కానీ, ఉ న్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు అదే కోరు తున్నారు. అందుకే సమ్మెకు వెళుతున్నారు. నిజానికి ఇది వినడానికి విచిత్రంగా అనిపిస్తుంది. కానీ, నిజం. అంతే కాదు, ఏపీలో హాట్ హాట్ చర్చలు జరుగుతున్నపీఅర్సీ విషయంగా అదే నాణ్యాన్ని తిరగేస్తే మరో చిత్రం కనిపిస్తుంది. ఉద్యోగులు వద్దన్నా జీతాలు పెంచుతామనే యాజమాన్యం/ ప్రభుత్వం ఎక్కడైనా ఉ ంటుందా? అందులోనూ కరోనా కష్ట కాలంలో, ఆదాయం లేక అప్పుల మీద అప్పులు చేస్తున్న ప్రభుత్వం ఒకటి రెండు కాదు ఏకంగా పది వేల కోట్ల రూపాయలు అదనపు భారాన్ని మోసేందుకు ముందు కొస్తుందా? అంత 'గొప్ప' మనసున్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎక్కడైనా ఉంటారా? ఉండరు. కానీ, ఉన్నారు. అది కూడా ఏపీలోనే ఉన్నారు. ఇలా జీతాలు పెంచద్దు, పాత జీతాలే ఇవ్వండి అనే ఉద్యోగులు, కాదు కాదు, పెంఛి తీరవలసిందే అని పట్టుపట్టే యాజమాన్యం ఎక్కడా ఉండవేమో కానీ, ఏపీలో మాత్రం అదే 'చిత్రం' నడుస్తోంది. ఉద్యోగులేమో పెంచిన జీతాలు వద్దు, పాత జీతాలే ముద్దు' అవే ఇవ్వండని అంటున్నారు.ప్రభుత్వమేమో, పీఆర్సీ ద్వారా పది వేల కోట్ల రూపాయల మేరకు ఉద్యోగుల జీతాలు పెరుగుతాయని అంటోంది. పెంచిన జీతాలు పుచ్చుకోవలసిందే అంటోంది. ఆ పదివేల కోట్లు మీరే ఉంచుకోండి.. మా పాత జీతాలు మాకిచ్చేయండి అని ఉ ద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. నిజానికి, ఇలా ఉద్యోగులు పీఆర్సీ వద్దనడం, చరిత్రలో ఇదే మొదటి సారి కావచ్చును. సహజంగా ప్రభుత్వం ఎంత ఉ దారంగా పీఆర్సీ ఇచ్చినా, ఇంకా కావాలని అడగడం ఆందోళన చేయడమే గానీ,ఇలా రివర్స్'లో పీఆర్సీ వద్దని ఉద్యోగులు సమ్మెకు పోవడం మాత్రం కొంచెం చాలా చిత్రంగానే వుందని అంటున్నారు, ఉండవల్లి వంటి విశేష రాజకీయ అనుభవం ఉన్న విశ్లేషకులు. అయితే, ఒక్క అప్పులు చేయండలో మినహా అన్నిటా రివర్స్ గేర్'లోనే ప్రభుత్వ బండి నడుపుతున్న జగన్ రెడ్డి సర్కార్ విషయంలో మాత్రం ఇందులో ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. ఉన్నవి లేనట్లుగా, లేనివి ఉన్నట్లుగా చూపించి, వందల వేల కోట్ల రూపాయలు మేర అవినీతికి పాల్పడిన ఆరోపణలు ఎదుర్కుంటున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వనికి ఇలాంటి మాయాజాలం పెద్ద పని కాదని అంటున్నారు. జగన్ సర్కార్ చేసిన ఈ మాయజాలం కారణంగానే ఇప్పుడు రాష్ట్రంలో ఈ విచిత్ర పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. నిజానికి, ప్రభుత్వం చెపుతున్న లెక్కలు తప్పని చెప్పడానికి పెద్దగా లెక్కలు తెలియవలసిన అవసరం లేదని ఉద్యోగ సంఘాల నేతలు అంటున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయడం వలన, ప్రభుత్వంపై రూ.10,700 కోట్లమేర అదనపు భారం పడుతుందని చెబుతున్నారు. మరోవంక ఉద్యోగులేమో పీఆర్సీ వద్దు, పెంచిన జీతాలు వద్దు పాత జీతాలు ఇవ్వండి చాలని అంటన్నారు. నిజంగా, ముఖ్యమంత్రి చెపుతున్న విధంగా పీఆర్సీ వలన ప్రభుత్వం పై రూ.10,700 కోట్లమేర అదనపు భారం పడుతున్నదే నిజం అయితే, ముఖ్యమంత్రి స్థానలో జగన్ రెడ్డే కాదు, ఇంకో రెడ్డే కాదు ఎడ్డి ఎవరున్నా ఎగిరి గంతేసి, ఉద్యోగుల డిమాండ్ ఒప్పేసుకుంటారు. ఆ రూ.10,700 కోట్ల రూపాయలతో మరో, 'జగనన్న..బిచ్చ' పథకాన్ని ప్రారంభించి ఓటు బ్యాంకును పెంచుకుంటారు. కానీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అలా ఎగర లేదు. గెంత లేదు.

# ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజనగరం జనవరి 26, (న్యూస్ పల్స్) తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజవర్గం కోరుకొండ మండలం బూరుగుపూడి దోసకాయల పల్లి జంక్షన్ సమీపంలో అయ్యన్న గళ్ళ దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ద్విచక్ర వాహనాన్ని బ్లాక్ మెటల్ లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీ కొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ఘటనా స్థలానికి కోరుకొండ పోలీసులు, బూరుగుపూడి విఆర్ఓ, మహిళా పోలీస్ చేరుకుని, పరారైన టిప్పర్ డ్రైవర్, మృతుని వివరాలు సేకరించారు. గతంలో ఎన్నోసార్లు ఈ సమీపంలో ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని ప్రజలు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని ట్రాఫిక్ బోర్లు పెట్టమని ఎన్నిసార్లు మొరపెట్టినా పట్టించుకోవడంలేదని స్థానికులు బాటసారులు వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి యాక్సిడెంట్లు జరగకుండా చేయాలని ప్రజలు కోరారు. మృతదేహాన్నిరాజమహేంద్రవరం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.

# మళ్లీ జిన్నా వివాదం

గుంటూరు, జనవరి 25, (న్యూస్ పల్స్)గణతంత్ర దినోత్సవం రోజున.. గుంటూరు లో మరోసారి జిన్నా టవర్ ( వివాదం రాజుకుంది. జిన్నా టవర్ పై జాతీయ జెండా ఎగురవేస్తామని హిందూ వాహిని ప్రకటించడం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అన్నట్టుగానే జిన్నా టవర్‌పై జాతీయ జెండా ఎగరేసేందుకు ప్రయత్నించారు హిందూ వాహినీ కార్యకర్తలు. కాగా వీరి ప్రయత్నాన్నిపోలీసులు అడ్డుకున్నారు. టవర్‌వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించినవారిని.. అరెస్ట్ చేసి అక్కణ్నుంచి తరలించారు. దీంతో, టవర్ దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా టవర్ వైపు ఎవర్నీ రానీయకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు పోలీసులు.

టవర్ చుట్టూ ఇప్పటికే భారీ కంచెను నిర్మించింది కార్పొరేషన్. దాని చుట్టూ మరిన్ని భారీకేడ్‌లు ఏర్పాటు చేశారు పోలీసులుకాగా ఈ టవర్‌కు పేరు మార్చాలన్న బీజేపీ నేతల డిమాండ్‌తో ఈ వివాదం మొదలైంది. 75ఏళ్ల తర్వాత కూడా ఓ దేశద్రోహి పేరుతో సెంటర్ ఉండటం దేశానికే అవమానమంటున్నారు బీజేపీ నేతలు. దాని పేరు మార్చాలనీ.. లేకపోతే కూల్చేస్తామని ఇటీవల బీజేపీ నేతలు హెచ్చరించడం వివాదానికి బీజం వేసింది. బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్.. జిన్నా టవర్‌పై పెట్టిన ట్వీట్.. ఈ రచ్చకు కారణమైంది. ఆ తర్వాత తెలంగాణ బీజేపీ నాయకుడు, గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే జిన్నా సెంటర్ పేరు మార్చాలని డిమాండ్ చేసిన రాజాసింగ్.. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ కార్యకర్తలు జిన్నా టవర్‌ను కూలగొట్టండి అంటూ కామెంట్ చేశారు. వెంటనే ఆ పేరును తొలిగించి స్వాతంత్ర్య యోధుల పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

# కొత్త జిల్లాల వెనుక పెద్ద స్టోరీ

విశాఖపట్టణం, జనవరి 26, (న్యూస్ పల్స్)ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్ లో ఏపీలో కొత్త సినిమా ప్రారంభం కాబోతోంది.ఆంధ్రాలో ఇప్పుడున్న 13 జిల్లాలను రెట్టింపు చేసే సరికొత్త ప్రక్రియ. అంటే ఏపీని 26 జిల్లాలుగా విభజించబోతున్నారన్నమాట. కొంతకాలంగా ఇవిగో కొత్త జిల్లాలు, అవిగో కొత్త జిల్లాలు అంటూ ఊరించారు. ఆ ముహూర్తం కోసం ఇప్పటిదాకా వేచి చూశారు. ఇప్పటికి గానీ ఆ ముహూర్తం రాలేదన్నమాట. అన్నీ అనుకున్నట్టు కుదిరితే మరో రెండు రోజుల్లోనే కొత్త జిల్లాల నోటిఫికేషన్ వెలువడడం ఖాయమని అత్యంత విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇక జిల్లాల ఏర్పాటుకు క్రైటీరియాను కూడా జగన్ బాబు చాలా సింపుల్ గా ఎంచుకున్నట్టు తెలుస్తోంది. వేరే పట్టణాల జోలికి? వె?ళ్లకుండా కేవలం లోక్ సభ నియోజకవర్గాలనే ఎంచుకొని ఎంతో జాగ్రత్తపడుతున్నట్టు సమాచారం. ఈ జాగ్రత్త పడడం ఎందుకంటే గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త జిల్లాల విషయంలోనూ అదేదో అద్భుత దీపంలా హైప్ క్రియేట్ చేసి అభాసుపాలయ్యారు. 10 జిల్లాలున్న తెలంగాణను 33 జిల్లాలుగా విభజించి.. ఇంతకీ తమది ఏ జిల్లానో ఆ జిల్లావాసులకే తెలియనంత కన్ఫ్యూజ్ క్రియేట్ చేశారు. ఈ జిల్లాల పెంపును ఓ ప్రసహనంగా మార్చి సొంత పార్టీ నేతల నుంచే గాక ప్రజల నుంచి కూడా తీవ్రమైన విమర్శలు ఎదుర్కొని.. ఎందుకీ నిర్ణయం తీసుకున్నా్రా బాబూ అంటూ జుట్టు పీక్కునే పరిస్థితి తెచ్చుకున్నారు. అలాంటి సిచ్యువేషన్ ఆంధ్రాలో రాకుండా ఉండేందుకు జగన్ కాస్త ఆచితూచే అడుగులు వేస్తున్నట్టు చెబుతున్నారు. అందుకే జిల్లాల విషయంలో ఎవరికీ విమర్శించే అవకాశం ఇవ్వకుండా ప్రతి లోక్ సభ నియోజకవర్గాన్ని ఓ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసే కసరత్తు దాదాపుగా పూర్తి కావచ్చిందని చెబుతున్నారు. ఆ లెక్కన 25 నియోజకవర్గాలకు 25 జిల్లాలవుతాయి. కాకపోతే దానికున్న విస్తృతి దృష్ట్యా అరకు పార్లమెంట్ నియోజకవర్గాన్ని రెండు జిల్లాలుగా? విభజించాలని భావిస్తున్నట్టు చెబుతున్నారు. దీంతో 13 జిల్లాలు కాస్తా 26గా ఏర్పడబోతున్నాయన్నమాట. మరి కొత్త జిల్లాలతో జగన్ ఏం సాధించబోతున్నారనేదే చాలా ఆసక్తి రేపుతున్న అంశం. జిల్లాల ఏర్పాటు ద్వారా ప్రజల దృష్టి అంతా కూడా వాటి మీదికి మళ్లుతుంది. మీడియా కూడా జిల్లాల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తుంది. దీంతో ఇప్పుడు విపరీతంగా ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత కాస్తా దారి మళ్లుతుంది. ఇది అన్నింటికన్నా జగన్ కు టాప్ మోస్ట్ బెనిఫిట్ గా చెబుతున్నారు. ఇక మరో ముఖ్యమైన అంశం ఉద్యోగుల్లో పెరిగిపోయిన వ్యతిరేకత నుంచి కాస్తయినా గట్టెక్కడం. ఫిబ్రవరి 7 నుంచి సమ్మెకు వెళ్లి తీరతాం అంటున్న ఉద్యోగ సంఘాల నేతలను బుజ్జగించినా ప్రయోజనం కనిపించడం లేదు. దీంతో వారిని ఎలా దారికి తెచ్చుకోవాలనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై లోలోపల చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే పరిపాలన పడకేయడం ఖాయం. ప్రజా సమస్యలను అడ్రస్ చేసే నాథుడే లేకుండా పోతాడు. అదే జరిగితే జగన్ పరిస్థితి పెనం మీంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారవుతుంది. అలాంటి ప్రమాదాలేవీ రాకుండా ఉండాలంటే జిల్లాల పెంపు మినహా గత్యంతరం లేదన్న అభిప్రాయానికి బిగ్ బాస్ వచ్చినట్లు చెబుతున్నారు. కొత్త జిల్లాలకు కొత్త కలెక్టర్లు, కొత్త ఎస్పీలతో పాటు జిల్లా స్థాయిల్లో ఆయా శాఖలకు చెందిన అందరు ఇతర బాసులూ వస్తారు. ఒకవేళ సమ్మె కొనసాగితే గనక కొత్త క్యాడర్ ను ఆపద్ధర్మ విధి నిర్వహణ కింద వినియోగించుకునే వెసులుపాటు దొరుకుతుంది. ఆ తరువాత రాష్ట్ర, జిల్లా స్థాయి ఉద్యోగుల సమస్యను గురించి తీరిగ్గా ఆలోచించుకోవచ్చు. జగన్ కొత్త సినిమా ఆశిస్తున్న మరో లాభమేంటంటే... కొత్త జిల్లాలకు కొత్త బాసుల మాదిరిగానే ఆయా జిల్లాల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు వస్తాయి. ఇప్పటికే విపరీతంగా అప్పుల ఊబిలో కూరుకుపోయి, రాష్ట్రాన్ని దివాళా తీయించి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న జగన్ బాబుకు కేంద్రం నుంచి అందే జిల్లా అభివృద్ధి నిధులు కొంతమేరకు ఉపశమనం కలిగిస్తాయని చెప్పవచ్చు. అదనపు అప్పుల కోసం అనుమతికి ఇప్పటికే గొళ్లెం పెట్టిన ఢిల్లీ బాసులు కొత్త జిల్లాలు ఏర్పాటైతే నిధులు కేటాయించక తప్పదు. అలా వాటితో కొద్ది రోజులపాటైనా నెట్టుకు రావచ్చు. కొత్త కార్యాలయాల ప్రారంభాలు, శంకుస్థాపనలు, రిబ్బన్ కట్టింగ్ లు అంటూ కొంతకాలం జరిగిపోతుంది. ప్రజలు కూడా తమకో కొత్త జిల్లా వచ్చిందన్న అంశాన్ని కొద్ది రోజులపాటైనా ఎంజాయ్ చేస్తారు. దీంతో జగన్ అండ్ టీమ్ కొంత రిలీఫ్ ఫీలయ్యే చాన్స్ దొరుకుతుంది. ఇక ఇటీవలే జగన్ జిల్లాకో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. త్వరలోనే కొత్త జిల్లాలు ఏర్పాటవుతున్న దృష్ట్యా జిల్లాకో ఎయిర్ పోర్టు అంటే 26 ఎయిర్ పోర్టులు అవుతాయి. ప్రయాణం సాగేది గాల్లోనే అయినా మరి విమానాశ్రయాలను కనెక్ట్ చేసేది రోడ్లే కదా. ఇప్పటికే ఏపీలో రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ప్రత్యేకించి చెప్పాల్సిన పన్లేదు. రోడ్లు బాగు చేయకుండా, వాటికి నిధులు కేటాయించకుండా విమానాశ్రయాలు మాత్రం నిర్మిస్తామనడాన్ని ఎలా అర్థం చేసుకోవాలో ఏపీ ప్రజలే నిర్ణయించుకుంటారు. పాత హామీలు ఇప్పటికే పడకేసిన పరిస్థితుల్లో కొత్త హామీలు, కొత్త జిల్లాలతో మరో కొత్త సినిమా తీయడం తప్ప జగన్ కు వేరే ప్రోగ్రామే కరవైందంటున్నారు విశ్లేషకులు.

## గ్రామవ్యవస్థ పటిష్టం

### ఎమ్మెల్యే రోజా



చిత్తూరు మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని భారతదేశంలోనే అమలు చేస్తున్న రోజును గణతంత్ర దినోత్సవంగా నేడు దేశ ప్రజలందరూ జరుపుకుంటున్నాం. దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే అంబేద్కర్ యొక్క ఆశయాలను తూచా తప్పకుండా పాటిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక్క జగన్ మోహన్ రెడ్డి. పుత్తూరు డిగ్రీ కళాశాల లో ఘనంగా 73 వ రిపబ్లిక్ డే వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా శాసన సభ్యురాలు ఆర్.కె.రోజా పేర్కొన్నరు. ఈరోజు గ్రామ సచివాలయం ద్వారా గ్రామ వ్యవస్థను పటిష్టం చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అలాగే నాడు నేడు ద్వారా విద్యా వ్యవస్థలో ఇంగ్లీష్ మీడియాని తీసుకువచ్చి ప్రతి పేదవాడికి ఉన్నత విద్యను అందిస్తూ ఉన్నారు మహిళా సాధికారిక చట్టం ద్వారా ప్రతి మహిళకు అన్నిట్లో సమాన హక్కు కల్పిస్తూ దిశ చట్టం ద్వారా భద్రతను కల్పిస్తూ మహిళలు ముందుకు నడిపిస్తున్న జగనన్న అలాగె అభివృద్ధి, సంక్షేమానికి అగ్రపీఠం వేస్తున్న మన ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. నూతనంగా ప్రకటించిన జిల్లాల పేర్లు ఆ జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన వారి పేర్లను జిల్లాలకు పెట్టడం భవిష్యత్ తరాలకు వారు రాష్ట్రానికి చేసిన సేవలను విశేష కృషిని భవిష్యత్ తరాలకు గుర్తుండే విధంగా వారి పేర్లను పెట్టడం పట్ల ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీలో ఉంటూ పార్టీ పదవులు అనుభవిస్తూ పార్టీ పేరు చెప్పుకుంటున్న నాయకులు సిగ్గు తెచ్చుకునే విధంగా నేడు కృష్ణా జిల్లా నిమ్మకూరు స్వస్థలంకు చెందిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరును ఎవ్వరు ఊహించని విదంగా పెట్టడం చాలా గర్వ కారణం, ఒక కళాకారిణిగా తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఇలా జిల్లాలకు ప్రాముఖ్యత కలిగిన వారి పేర్లు పెట్టడం చిన్నవాడైన జగన్ ని ఆలోచనా విధానం చాలా గొప్పగా ఉందని పొగిడారు.న్ సి సి క్యాడర్ నుండి రోజా గౌరవ వందనం స్వీకరించారు వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఎన్సిసి క్యాడర్కు బహుమతులు ప్రధానం చేశారు .

## ఏలూరు రేంజ్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం

ఏలూరు జనవరి 26, (న్యూస్ పల్స్) 73వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఏలూరు రేంజ్ డీఐజీ కె వి మోహన్ రావు ఐపీఎస్ ఏలూరు రేంజ్ డీఐజీ క్యాంపు కార్యాలయంలో జండా వందనం చేసారు. ఈ సందర్భంగా డి. ఐ.జి సిబ్బంది కి మరియు ప్రజలకు భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుభాకాంక్షలను తెలియ చే స్వీట్స్ ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రేంజ్ డీఐజీ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రానికి ఎంతోమంది త్యాగధనుల యొక్క కృషి ఫలితంగా స్వాతంత్రాన్ని సిద్ధించుకొని, ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క సారథ్యంలో రాజ్యాంగాన్ని రచించి సదరు రాజ్యాంగాన్ని జనవరి 26 1950 సంవత్సరంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినట్లు భారత దేశంలో నివసించే ప్రజలకు వాక్ స్వాతంత్ర్యం సమానత్వం ఆస్తి హక్కులు పౌర హక్కులను ముఖ్యంగా కల్పించే రాజ్యాంగాన్ని అమలు చేస్తూ న్నరు అని, ప్రజలందరూ సుఖశాంతులతో కరోనా నుండి రక్షణ పొందాలని ప్రజలందరూ ఎస్ఎంఎస్ పద్ధతులను పాటిస్తూ కరోన నుండి దూరంగా ఉంటూ ఇటు ప్రజలకు అటు కుటుంబాలకు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలను పాటించాలని, ఏలూరు రేంజ్ పరిధిలో తూర్పుగోదావరి రాజమహేంద్రవరం అర్బన్ పశ్చిమగోదావరి జిల్లా మరియు కృష్ణా జిల్లా ప్రజలకు భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా డీఐజీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ .వి.సుబ్బరాజు, సిబ్బంది పాల్గొన్నారు

## ఇంద్రకీలాద్రిలో గణతంత్ర వేడుకలు

విజయవాడ గణతంత్ర దినోత్సవ సందర్భముగా ఆలయ పరిపాలనా కార్యాలయము, జమ్మిదొడ్డి లో దేవస్థానము అధికారులు, సిబ్బంది గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ పాలకమండలి ఛైర్మన్ పైలా సోమినాయుడు,

కార్యనిర్వహణాధికారి డి.భ్రమరాంబ గారు, పాలకమండలి సభ్యులు ఎన్. సుజాత హజరయ్యారు. ఆలయ సెక్యూరిటీ అధికారులు అతిథులకు గౌరవ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఛైర్మన్, కార్యనిర్వహణాధికారి భారతమాత, జాతిపిత మహాత్మాగాంధీ వారి చిత్ర పటాలకు మంగళ లవాయిద్యములు, ఆలయ అర్చకుల మంత్రోచ్చరణల మధ్య పూలు, పండ్లు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరము వీరు ఎస్పిఎఫ్ సిబ్బంది, దేవస్థాన రక్షణ సిబ్బంది గౌరవ వందనము అందుకున్నారు. తరువాత స్వాతంత్ర దినోత్సవ విశిష్టత గురించి, స్వాతంత్రోద్యమ నాయకుల గొప్పదనం గురించి ప్రసంగించారు. అనంతరం చిన్నారులకు, సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరు వార్లు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ లు, సహాయ కార్యనిర్వహనాధికారులు, పర్యవేక్షకులు, పొలిసు సిబ్బంది వారు, ఇంజినీరింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, మరియు ఇతర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

తుంగతుర్తి, జనవరి 26 తుంగతుర్తి లో 73 వ రిపబ్లిక్ డేను పురస్కరించుకుని వివిధ కార్యాలయాల్లో , ప్రతినిధులు, అధికారులు జెండా ఎగురవేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి సాయి కుమార్ తుంగతుర్తి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాంప్రసాద్ పోలీస్ స్టేషన్లో సీఐ నాగార్జున గౌడ్ ప్రభుత్వ దవాఖాన డాక్టర్ నాగు నాయక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఉపేందర్రెడ్డి పంచాయతీరాజ్ కార్యాలయంలో డి ఈ ప్రభాకర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎ డి ఎ. జగ్గు నాయక్ , రైతు సేవా సహకార సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు ,టిఆర్ఎస్ పార్టీ కాడ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిషన్రావు అనురాధ , ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డి శ్రీకాంత్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య ఓరుగంటి సత్యనారాయణ, గానుగుబండ గ్రామ పంచాయతీలో నల్లు రామచంద్ర రెడ్డి , అబ్బ గాని పద్మ, ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కడప జిల్లా వైసీపీలో లొల్లి



కడప, జనవరి 26, (న్యూస్ పల్స్)కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల మధ్య విభేదాలు రాజుకుంటూనే వున్నాయి. అనుచరుడిగా ఉంటారని ఆ ఎమ్మెల్యే కోరి తెచ్చుకున్న వ్యక్తి ఆయనకే కొరగాని కొయ్యగా మారిపోయాడు. మారిన పరిణామాలతో ఆ అనుచరుడికి ఊహించని పదవి వచ్చింది. దీంతో అధికారపార్టీలో వర్గవిభేదాలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. అధిష్ఠానానికి తలనొప్పులు వచ్చిపడుతున్నాయి.రాచమల్లు, రమేష్ మధ్య మలుపులు తిరుగుతున్నాయి. కడప జిల్లా ప్రొద్దుటూరులో వైసీపీ ఆవిర్భావంతో లోకల్ పాలిటిక్స్ మారిపోయాయి. అప్పటిదాకా పోటీ టీడీపీ, కాంగ్రెస్ మధ్య ఉండేది. ఆ తర్వాత పోరు వైసీపీ, టీడీపీగా మారిపోయింది. ప్రస్తుతం వైసీపీదే హవా. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. ఒకసారి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా, ఇప్పుడు అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి. అలాంటి ప్రొద్దుటూర్‌లో మున్సిపల్ ఎన్నికలు ఎమ్మెల్యేకు ఇబ్బందిని తెచ్చిపెట్టాయి. ఆ ఎన్నికల్లో యాదవ సామాజికవర్గానికి చెందిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెంకట సుబ్బయ్య కుమారుడు రమేష్ యాదవ్‌ను చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన కౌన్సిలర్‌గా గెలిచారు. కానీ.. ఛైర్మన్‌గా రమేష్ యాదవ్ పేరును ప్రకటించలేదుఅయితే అక్కడే ట్విస్ట్. బీసీ సామాజికవర్గంలో చేనేత వర్గానికి చెందిన లక్ష్మీదేవిని ఛైర్‌పర్సన్‌ను చేశారు. ఆ సమయంలో ఎమ్మెల్యే రాచమల్లు, రమేష్ యాదవ్ మధ్య మొదలైన రగడ అనేక మలుపులు తిరుగుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో తాను ఖర్చు పెట్టిన 5 కోట్లు తిరిగి ఇవ్వాలని రమేష్ గొడవ చేశారు. దాంతో రమేష్‌కు రాష్ట్రస్థాయి పదవి ఇప్పిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు బహిరంగంగా ప్రకటించారు. యాదవ సామాజికవర్గంపై తనకు ఎనలేని ప్రేమ ఉందని చెప్పారు. ఎవరూ ఊహించని రీతిలో రమేష్ యాదవ్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీని చేశారు సీఎం జగన్. వైసీపీలో ఇదో సంచలనం. ఎమ్మెల్సీ పదవి తన పలుకుబడితోనే వచ్చిందని ఎమ్మెల్యే రాచమల్లు చెప్పుకున్నా దానిని ఎవరూ పట్టించుకోలేదుఈ అంశంపై చర్చ జరుగుతున్న సమయంలోనే ఎమ్మెల్సీ రమేష్‌ను చంపుతామని.. టీడీపీ నేత నందం సుబ్బయ్యకు పట్టిన గతే పడుతుందని ఫోన్‌లో బెదిరించారు. ఈ బెదిరింపుల వెనక ఎమ్మెల్యే రాచమల్లు హస్తం ఉందని ప్రచారం జరిగింది. అయితే వాటిని ఎమ్మెల్యే ఖండించారు. ఫోన్‌లో బెదిరించిన వాళ్లను పట్టుకుని నడిరోడ్డులో ఊరేగించాలని ఎస్పీకి ఫోన్ చేసి చెప్పారు రాచమల్లు. ఫోన్ బెదిరింపులపై కేసు నమోదైనా.. ఏమైందో ఎవరికీ తెలియదు.అధిష్టానం సూచనలతో ప్రొద్దుటూరు రాజకీయాలను రాచమల్లుకే వదిలి జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాల్లో తిరుగుతూ వస్తున్నారు ఎమ్మెల్సీ రమేష్. పార్టీ అధిష్ఠానం కూడా ఎమ్మెల్సీకి అండగా ఉందని టాక్ నడిచింది. బద్వేల్ ఉపఎన్నిక, కమలాపురం మున్సిపల్ ఎన్నికలు ఎమ్మెల్సీని పార్టీకి మరింత దగ్గర చేసినట్టు ప్రచారం జరిగింది. ఈ పరిణామాలు.. ప్రచారం ఎమ్మెల్యే రాచమల్లు, ఎమ్మెల్సీ రమేష్ మధ్య ఇంకా గ్యాప్ తీసుకొచ్చాయి. ప్రొద్దుటూరులో ఎమ్మెల్సీకి ప్రొటోకాల్ దక్కకుండా అడ్డుకోవడంపై వివాదం రాజుకుంది. అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాచమల్లు ఫొటోలతో సమానంగా ఎమ్మెల్సీ రమేష్ ఫొటో, పేర్లు కనిపించడంలేదు.ఎమ్మెల్సీ బర్త్‌డే వేడుకల సందర్భంగా వేసిన ఫ్లెక్సీల్లో సీఎం, ఎంపీ ఫొటోలు తప్ప ఎమ్మెల్యే ఫొటోలు లేవు. దీంతో ఎమ్మెల్యే వర్గానికి చెందిన కసిరెడ్డి మహేష్‌రెడ్డి ఎమ్మెల్సీ వర్గీయులతో గొడవ పడ్డారు. భౌతికదాడులకు దిగారు. తనను చంపుతానని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గన్ గురిపెట్టారని వైసీపీ కౌన్సిలర్ లక్ష్మీదేవి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య గొడవలు తారస్థాయికి చేరాయి. ఈ వివాదాన్ని ఎలా తేల్చాలో తెలియక పార్టీ పెద్దలు ఇబ్బంది పడుతున్నారు. ఇది చాలదన్నట్టుగా 2024లో వైసీపీ టికెట్ బీసీలకు ఇస్తారన్న ప్రచారం ఎమ్మెల్యే వర్గానికి మింగుడుపడడం లేదు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కమిషనర్ ప్రసన్న వెంకటేష్

విజయవాడ జనవరి 26, (న్యూస్ పల్స్)నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కమిషనర్ ప్రసన్న వెంకటేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయన మాట్లాడుతూ నగర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగియుండాలని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది మరియు నగర ప్రజల సహకారంతో గత రెండున్నర సంవత్సరాలలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో విజయవాడ నగరాన్ని అభివృద్ధి పరచి, రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ స్థాయిలో అవార్డు స్వీకరించామని పేర్కొన్నారు. భారతదేశ 73వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్, పలువురు కార్పొరేటర్లు, అధికారులతో కలిసి తొలుత గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నగరపాలక సంస్థ జెండాను కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ.ఎస్ గారు ఎగురవేసారు ఈ సందర్భంగా కమిషనర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అన్నింటి కన్నా ఉన్నతమైనదని, దీనిని లిఖించుటలో ముఖ్య పాత్ర పోషించిన డా.బి,ఆర్.అంబేద్కర్ వంటి ఎందరో మహానుభావులు చిరస్మరణీయులు అని, భారత దేశ పౌరునిగా మనకు గల హక్కులను భాద్యతలను పొందుపరచుట జరిగిందని ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగియుండాలి అన్నారు. కమిషనర్ హోదాలో ఈ రిపబ్లిక్ డే వేడుకలలో పాల్గొనుట ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, తాను నిర్వర్తించిన హోదాలో అతి ముఖ్యమైనది విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ గా పని చేయటమే అని అన్నారు. పారిశుధ్య కార్మికుల నుండి అధికారులు మరియు ప్రజల సహకారం, ప్రజాప్రతినిధుల తోడ్పాటుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నిలుపుట జరిగిందని, ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ విపత్కర పరిస్థితులలో అహర్నిశలు సిబ్బంది చేసిన సేవలు మరువరానివని అన్నారు. రాబోవు రోజులలో కూడా అందరి సమిష్టి కృషితో విజయవాడ నగరాన్ని మరింతగా అభివృద్ధి పరచుకోవాలని ఆశాభావం వ్యక్తపరచినారు. అనంతరం నగర పాలక సంస్థ నందు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 57 మంది అధికారులు, సిబ్బందికి కమిషనర్ ప్రశంసాపత్రములను అందించారు. కార్యక్రమములో పలువురుకార్పొరేటర్లు,అదనపుకమిషనర్(జనరల్) డా.జె. అరుణచీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.జి.గీతాభాయి, మరియు ఇతర విభాగముల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బంది, ఉపాధ్యాయులు, మాచవరం టి.యం.ఆర్.సి హై స్కూల్ విద్యార్థులు, ప్రశంసా పత్రములుపొందిన పారిశుధ్య కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షా పథకం రీ సర్వే పనుల కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

శిరివెళ్ల జనవరి 26, (న్యూస్ పల్స్) వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం రీ సర్వే పనుల కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.బుధవారం సిరివెళ్ల మండలంలోని గోవింద పల్లె గ్రామములో జరుగుతున్న వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం రీ సర్వే పనులను నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సిరివెళ్ల మండలం తహసీల్దార్. ఆర్ మాధవ. మండల మరియు గ్రామ సర్వేయర్లతో కలిసి పరిశీలించారు.నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం రీ సర్వే లో భాగంగా నంద్యాల రెవెన్యూ డివిజన్ లోని నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామాన్ని పైలెట్ గ్రామముగా ఎంపిక చేసి భూముల సర్వేను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు క్షేత్రస్థాయిలో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్షా పథకం రీ సర్వే లో భాగంగా ఈ కార్యక్రమాల యొక్క ప్రోగ్రెస్ కి సంబంధించిన రికార్డులను మరియు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించామన్నారు . రాష్ట్ర ప్రభుత్వం భూముల హద్దులలో ప్రభుత్వం సరఫరా చేసిన హద్దు రాళ్లను పాతించాలని సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వచ్చిన అధికారులకు సహకరించి మీ మీ భూములను రీ సర్వే చేయించుకోవాలన్నారు . రైతుల యొక్క అనుమానాలను నివృత్తి చేశారు

## అలరించిన దేశభక్తి గీతాలు

నెల్లూరు నెల్లూరు నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా 73 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జిల్లా కలెక్టర్ చక్రధర బాబు, ఎస్పీ విజయరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ శాఖల పథకాలపై అవగాహన కల్పిస్తూ శకటాలను ఏర్పాటు చేసి ప్రదర్శించారు.

## వెంకన్న కొండపై గణతంత్ర వేడుకలు

తిరుమల తిరుమలలో 73వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా టిటిడి అధికారులు నిర్వహించారు.. గోకులంలోని అడిషనల్ ఈవో క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలకు టీటీడీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ జండాను ఎగుర వేసి జండా వందనం సమర్పించారు.. అనంతరం ఉద్యోగులను ఉద్యేసించి ధర్మారెడ్డి మాట్లాడుతూ? కరోనా సెకండ్ వేవ్ ఉధృతంగా ఉన్న సమయంలో కోవిడ్ ప్రోటోకాల్ ప్రకారం భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించాంమని తెలిపారు.. శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఏకాంతంగా నిర్వహించాంమని, 10 రోజుల పాటు వైకుంఠ ద్వారా దర్శనం భక్తులకు కల్పించాంమన్నారు.ఇంతవరకు శ్రీవారిని దర్శనానికి నోచుకోని భక్తులకు ప్రత్యేక బస్సులతో తిరుమలకు తీసుకువచ్చి బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి నాడు దర్శనభాగ్యం కల్పించాంమని తెలియజేశారు.. ఇలా 16 వేల మందికి శ్రీవారి దర్శనభాగ్యం దక్కిందన్నారు.. అత్యాధునిక సౌకర్యాలతో 2 వేల గదులను అందుబాటులోకి తీసుకొచ్చాంమని, త్వరలోనే 7500 గదులు అన్ని సౌకర్యాలతో భక్తులకు అందుబాటులో రానున్నట్లు ఆయన తెలిపారు.. రిలయన్స్ సంస్థ సహకారంతో 25 కోట్లతో అలిపిరి మెట్ల మార్గం నిర్మించి భక్తులకు అంకితం చేసాంమన్నారు.అంతే కాకుండా వర్షం కారణంగా దెబ్బ తిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమత్తులు చేసాంమని చెప్పారు.. గో-ఆధారిత వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి తిరుమలలో గో ఆధారిత ఉత్పత్తులనే వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.. నూతన పరకామణిలో కౌంటింగ్ విధానాన్ని భక్తులు చూసేలా ఏర్పాటు చేసాంమని,ఎస్వీబిసి హిందీ,కన్నడ ఛానెల్స్ ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు గుర్తు చేశారు.. యువతకు భగవత్ గీత గుర్తు చేస్తూ పలు కార్యక్రమాలు చేపట్టాంమని ఆయన తెలియజేశారు..

## కారు బోల్తా----పలువురికి గాయాలు

చిత్తూరు వి.కోట మండలంలో కారు అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో పలువురు గాయపడ్డారు..వివరాల్లోకి వెళితే వి.కోట మండలం కమ్మెపల్లి గ్రామానికి చెందిన కుటుంబం మంగళవారం బైరెడ్డిపల్లి మండలం బాపలనత్తము గ్రామానికి ఉరుసు కార్యక్రమానికి బయల్దేరి వెళ్లారు.ఉదయం తిరుగు ప్రయాణంలో వి.కోట-పలమనేరు జాతీయ రహదారి దానమయ్యగారిపల్లి టోల్ప్లాజా వద్ద శ్యాంత్రో కారు అదుపుతప్పి వంతెన కిందకు బోల్తా పడింది.దీంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు,ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు.నిద్రమత్తులోనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని స్థానికులు చెబుతున్నారు.పోలీసులు క్షతగాత్రులను వి.కోట ఆసుపత్రికి తరలించారు.

# మనబడి నాడు-నేడు కార్యక్రమం తో మారుతున్న పాఠశాల రూపురేఖలు

నంద్యాల జనవరి 26 ( విభారె) రాష్ట్రం లో కార్పొరేటు పాఠశాలలకు ధీటుగా.. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనబడి నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రారంభించారు నేడుగోస్ప డు మండలంలోని జిల్లెల గ్రామం లో మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా18 లక్షల రూపాయలతో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మరియు మార్కుఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి పున ప్రారంభించారు....ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం లోని జిల్లెల్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా 18 లక్షల రూపాయలతో నూతన హంగులతో పాఠశాల గదులను పున ప్రారంభించడం జరిగింది.నియోజకవర్గంలో దాదాపు మనబడి నాడు-నేడు కార్యక్రమంలో

### ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి

పాఠశాలలను సరికొత్త హంగులతో రూపొందించడం జరుగుతుందని పేద, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా నిర్ణయం తీసుకోవడం జరిగిందని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక' ఇస్తున్నాం. దీనిలో భాగంగా విద్యార్థులకు ఒకవైపు తెలుగు, మరో వైపు ఇంగ్లీష్ భాషల్లో ఉన్న బై లింగువల్ టెక్స్టుబుక్స్, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, డిక్షనరీ ఇస్తున్నామన్నారు. వారి కోసం అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ప్రహల్లాద రెడ్డి, విజయ మిల్క్ డైరీ డైరెక్టర్ పి పి మధు సుధన్ రెడ్డి, ఎంపీడీవో సుగుణ శ్రీ, జిల్లెల్ల గ్రామ సర్పంచ్ ఓబులమ్మ, వైసిపి నాయకులు జనార్ధన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బెక్కెం నాగేశ్వర రెడ్డి, మరియు గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెండ్..

ఎమ్మిగనూర్ జనవరి 26 ( విభారె) ఎమ్మిగనూరు పట్టణం లోఆ ఇద్దరు పోలీసుల పేరు ఘనమే. పాపం పండింది. అసలుకు ఎసరొచ్చింది. చివరకు ఇద్దరు సస్పెండ్ కు గురైన సంఘటన పోలీసు శాఖలో కలకలం రేపుతోంది. ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా ఆదిశేషి రెడ్డి,

### కొంపముంచిన వసూళ్ల వాటా వివాదం

క్రైం బ్రాంచ్ కానిస్టేబుల్ గా అంజినయ్య విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎద్దుల పోటీలు నిర్వహించడం జరిగింది. అయితే ఇక్కడ బందోబస్తు నిమిత్తం హెడ్ కానిస్టేబుల్ ఆదిశేషి రెడ్డి ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎద్దుల పోటీల నిర్వహకులను ఆదిశేషిరెడ్డి డబ్బులు అడగ్గా, వారు ఫోన్ పే ద్వారా డబ్బులు పంపినట్లు సమాచారం. అయితే ఈ విషయం క్రైం బ్రాంచ్ కానిస్టేబుల్ అంజినయ్య కు తెలియడంతో హెడ్ కానిస్టేబుల్ ఆదిశేషి రెడ్డి ని ప్రశ్నించారు. వాట కోసం వాదించాడు.

హెడ్ కానిస్టేబుల్ నా ఫోన్ పే లో ఇంకా డబ్బులు జమ కాలేదు అని సమాధానం చెప్పాడు. దాంతో మాటకు మాట పెరిగి వారిద్దరి మధ్య వాగ్వివాదానికి దారితీసింది. కొంత మంది పోలీసు సిబ్బంది ఆ ఇద్దరు మధ్య జరిగిన వాగ్వివాదం విడియో ను కాస్త జిల్లా ఎస్పీ కి పంపినట్లు సమాచారం. స్పందించిన జిల్లా ఎస్పీ ఆదోని డిఎస్పీ కి విచారణ నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. దీంతో డిఎస్పీ డబ్బులు పంపిన వ్యక్తి ని పిలిచి విచారించారు. ఫోన్ పే లో నగదు ఇచ్చామని తేలింది. వాటితోపాటు వాటాల దందా బట్టబయలైయింది. డిఎస్పీ ఇద్దరు కానిస్టేబుళ్ల పై జరిగిన సంఘటన పై జిల్లా ఎస్పీ కి విచారణ నివేదిక పంపడం జరిగింది. దీంతో ఆ ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మరో కొంతమంది అవినీతి పోలీసు సిబ్బంది గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి.

## జనసేన క్రియాశీలక సభ్యత్వం పంపిణి

### రేఖ గౌడ్

### జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 73 వ గణతంత్ర దినోత్సవం

ఎమ్మిగనూరు ఎమ్మిగనూరు పట్టణంలోని జనవరి 26 జనసేన క్రియాశీలక సభ్యత్వం పంపిణీ రేఖ గౌడ్ ఆధ్వర్యంలో 73వ గణతంత్ర దినోత్సవం జరిగింది మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ కి నివాళులర్పించి ఘనంగా నిర్వహించడం జరిగింది అదేవిధంగా జనసేన పార్టీకి గుండె చప్పుడై నా క్రియాశీలక జన సైనికులకు క్రియాశీలక సభ్యత్వం మరియు ఇన్సూరెన్స్ బీమా పంపిణీ కార్యక్రమం స్థానిక జనసేన కార్యాలయం నందు జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ గారు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాజకీయ పార్టీ తమ పార్టీ కార్యకర్తలకి ఇవ్వలేని భరోసా క్రియాశీలక సభ్యత్వం మరియు ఇన్సూరెన్స్ ద్వారా ఇచ్చిన ఘనత జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిది అని కొనియాడారు ఐదు లక్షల బీమా వల్ల జనసైనికులు కుటుంబానికి ఎంతో భరోసాను ఇస్తుంది అని తెలియజేశారు అదేవిధంగా జనసైనికులు కలిసికట్టుగా పనిచేసి పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం పనిచేయాలని రాబోయే 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారిని సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు

# 2022లో హీరోయిన్‌గా వెలిగిపోవాలంటే 'ఈ' ఫుడ్ తినండి.!



అందమైన మెరిసే చర్మాన్ని పొందాలని మనమందరం కోరుకుంటాం. కృత్రిమ ఉత్పత్తులకు దూరంగా ఉండటం ద్వారా సహజంగా ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందాలనుకుంటున్నాము. మొటిమలు, పగుళ్లు మరియు ముడతలు లేకుండా సమతౌల్య చర్మం. ఆరోగ్యకరమైన చర్మం మనకు ఆశను ఇస్తుంది. అయితే కాలుష్యం, అనారోగ్యకరమైన జీవనశైలి మరియు సూర్యరశ్మి వంటి కొన్ని కారణాల వల్ల, మన చర్మ సంరక్షణ లక్ష్యాలను సాధించడానికి మనం కష్టపడి పని చేయాల్సి ఉంటుందని మనమందరం గ్రహించాము. మంచి చర్మ సంరక్షణ దినచర్యను అనుసరించడమే కాకుండా, మనం అనుసరించే ఆహారం మన చర్మంపై చాలా ప్రభావం చూపుతుంది. అవును, మీరు తినే ఆహారం కూడా మీ చర్మాన్ని కాంతివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ఆర్టికల్‌లో మీరు న్యూ ఇయర్‌లో ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందడానికి మీ ఆహారంలో చేర్చగల ఆహారాల జాబితాను కనుగొంటారు. ఈ ఆహారాలను తినండి మరియు మీ చర్మాన్ని ఆరోగ్యంగా మరియు కాంతివంతంగా ఉంచుకోండి. గుడ్డు గుడ్డు గుడ్డులో కొన్ని పోషకాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా మరియు ఆరోగ్యంగా మారుస్తాయి. వాటిలో ప్రోటీన్లు, మల్టీవిటమిన్లు మరియు లుటిన్ ఉంటాయి. గుడ్డులోని తెల్లసొన మల్టీవిటమిన్‌లు మరియు లుటిన్ చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో సహాయపడుతుంది. చర్మ కణజాలాన్ని సరిచేయడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. కాబట్టి గుడ్లు తినడం వల్ల చర్మానికి పూర్తి పోషణ లభిస్తుంది. గుడ్లు వివిధ రకాలుగా తినవచ్చు. అవి ఎగ్ సలాడ్, ఆమ్లెట్, ఉడికించిన గుడ్డు, ఫ్రై మొదలైనవి. అలాగే, ఆహారంలో పచ్చసొనను ఉపయోగించడం మర్చిపోవద్దు. ఎందుకంటే వీటిలో చర్మానికి తేమను అందించే ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. మనందరం కోరుకునే ముఖ కాంతిని అందించడంలో సహాయపడుతుంది. ఆరోగ్యవంతమైన జుట్టు మరియు చర్మం పొందడానికి ఈ ఒక్క వస్తువు చాలు...!ఆరోగ్యవంతమైన జుట్టు మరియు చర్మం పొందడానికి ఈ ఒక్క వస్తువు చాలు...! డార్క్ చాక్లెట్ డార్క్ చాక్లెట్ అద్భుతమైన చర్మ ప్రయోజనాలతో రుచికరమైన చిరుతిండి డార్క్ చాక్లెట్. డార్క్ చాక్లెట్‌లో రాగి, జింక్ మరియు ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇది చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల సూర్యకాంతి ప్రభావం తగ్గుతుంది మరియు చర్మానికి మృదువైన ఆకృతిని ఇస్తుంది. అబ్బాయిలు! షేవింగ్ కు ముందు నూనె వాడండి.. - ఎందుకో తెలుసా?అబ్బాయిలు! షేవింగ్ కు ముందు నూనె

వాడండి.. - ఎందుకో తెలుసా? అవకాడో అవకాడో అవోకాడో పండులో విటమిన్ సి మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆరోగ్యకరమైన చర్మం యొక్క లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుంది. అవోకాడోలోని విటమిన్లు మరియు కొవ్వులు చర్మాన్ని రిపేర్ చేయడానికి మరియు మొటిమలు మరియు తామర వంటి పరిస్థితులకు చికిత్స చేయడానికి సహాయపడతాయి. ఇది ముడతలు తగ్గి చర్మం మరింత కాంతివంతంగా మారుతుంది. మీ శరీరంలోని ఈ ప్రాంతంలో మీకు తీవ్రమైన నొప్పి ఉంటే అది ఈ ప్రాణాంతక సమస్య కావచ్చు!మీ శరీరంలోని ఈ ప్రాంతంలో మీకు తీవ్రమైన నొప్పి ఉంటే అది ఈ ప్రాణాంతక సమస్య కావచ్చు! అక్రోట్లు అక్రోట్లు వాల్ నట్స్ లో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది ముడతలను తగ్గించడానికి మరియు చర్మానికి మరింత రంగును ఇవ్వడానికి సహాయపడుతుంది. బాదం బాదం మీ చర్మానికి బ్లాక్ హెడ్స్ నుండి రక్షణ అవసరమా? మీ ఆహారంలో బాదంపప్పును చేర్చుకోండి. ఎందుకంటే, వీటిలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి చర్మానికి అవసరమైన తేమను అందిస్తాయి మరియు చర్మాన్ని శ్వాసించేలా చేస్తాయి. జీడిపప్పు జీడిపప్పు విటమిన్ ఇ, సెలీనియం మరియు జింక్ సమృద్ధిగా ఉన్న జీడిపప్పు ఆరోగ్యకరమైన మరియు ప్రకాశవంతమైన చర్మాన్ని సాధించడానికి గొప్ప మార్గం. సెలీనియం మరియు విటమిన్ ఇ మంటను తగ్గించడంలో సహాయపడతాయి మరియు జింక్ దెబ్బతిన్న చర్మ ప్రాంతాలను సరిచేయడానికి సహాయపడుతుంది. పిస్తాపప్పు పిస్తాపప్పు పిస్తాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మొటిమలను తగ్గిస్తాయి. ఇవి చర్మంలోని జిడ్డు శ్లేష్మాన్ని నియంత్రిస్తాయి మరియు చర్మం మరింత మెరిసేలా చేస్తాయి. చియా విత్తనాలు చియా విత్తనాలు ఆహారంలో చియా విత్తనాలు లేకపోవడం వల్ల చర్మం పొడిబారుతుంది. మరియు ఇది చర్మాన్ని చేరే లక్ష్యాన్ని నిరోధించవచ్చు. చియా విత్తనాలలో ఒమేగా-3 ఉంటుంది. ఇది చర్మానికి అవసరమైన పోషకాలను అందించడంలో సహాయపడుతుంది. మీ స్మూతీస్‌లో చియా సీడ్స్‌ని జోడించడం వల్ల మీ చర్మం కోసం అద్భుతాలు సృష్టించవచ్చు. చిక్పీస్ చిక్పీస్ చిక్‌పీస్‌లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది మరియు ఈ లక్షణం ముడుతలను తగ్గించడం ద్వారా చర్మం యొక్క మృదువైన ఆకృతిని సాధించడంలో సహాయపడుతుంది. చిక్‌పీస్‌లోని జింక్ మొటిమల మచ్చలను తొలగించడానికి కూడా సహాయపడుతుంది

. టొమాటో టొమాటో టొమాటోల్లో లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది చర్మం యొక్క వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది మరియు ఎండ నుండి రక్షణను అందిస్తుంది. టొమాటోలు సలాడ్లు, సాస్లు, శాండ్విచ్లు మొదలైన వాటికి జోడించబడతాయి. కీవీ పండు కీవీ పండు కివి పండు ఆక్సిజన్ ప్రసరణను ప్రేరేపిస్తుంది. తద్వారా కార్నియాలను కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో పొటాషియం ఉంటుంది. ఇది చర్మాన్ని పొడిబారకుండా కాపాడుతుంది మరియు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్రీన్ టీ గ్రీన్ టీ గ్రీన్ టీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి చర్మానికి అవసరమైన రక్షణను అందించగలవు. గ్రీన్ టీ మొటిమలు మరియు మొటిమలను నియంత్రించడం ద్వారా చర్మానికి సహాయపడుతుంది. గ్రీన్ టీ తాగడం వల్ల ముడతలు మరియు ఫైన్ లైన్స్ తగ్గుతాయి. తద్వారా చర్మానికి మృదువైన ఆకృతిని అందిస్తుంది. చివరి గమనిక చివరి గమనిక మీ చర్మం ఆరోగ్యంగా మరియు ప్రకాశవంతంగా ఉండటానికి పైన పేర్కొన్న పదార్థాల కలయికను మీ ఆహారంలో చేర్చుకోండి. అలాగే, మీ చర్మం హైడ్రేటెడ్‌గా ఉందని నిర్ధారించుకోవడానికి పుష్కలంగా నీరు త్రాగాలి.

# రాముడి పాత్రకు ఆ ఇద్దరిలో ఎవరు?





అల్లు అరవింద్.. మధు మంతెన ఇంకా బాలీవుడ్ ప్రముఖులు కలిసి రామాయణం ప్రాజెక్ట్ ను చేపట్టబోతున్నట్లుగా ప్రకటించి ఏళ్లు గడుస్తుంది. ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కేందుకు ఇన్ని సంవత్సరాలు అవుతుంటే అసలు ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రకటించిన వారు ఈ ప్రాజెక్ట్ గురించి మర్చి పోయారా అంటూ కొందరు కామెంట్స్ చేస్తూ.. రామాయణం ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చదా అంటూ నిటూర్చుతున్న ప్రతి సారి కూడా సినిమాకు సంబంధించిన ఏదో ఒక అప్డేట్ వచ్చి మళ్లీ వార్తల్లో నిలుస్తుంది. ఈ సినిమా లో నటీ నటుల ఎంపిక అనేది అత్యంద పెద్ద టాస్క్ గా మారింది. హృతిక్ రోషన్ అమీర్ ఖాన్ మొదలుకుని టాలీవుడ్ మరియు కోలీవుడ్ స్టార్స్ ను కూడా సంప్రదిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కాని ఇప్పటి వరకు ఏ ఒక్క పాత్రకు ఏ ఒక్క నటుడిని కూడా ఓకే చేసినట్లుగా దాఖలాలు లేవు.రామాయణం అనగానే రాముడి పాత్ర ఎవరు చేస్తారు అనేది చర్చ. ఇప్పుడు రాముడి పాత్ర కోసం మేకర్స్ చర్చలు జరుపుతున్నట్లుగా సమాచారం అందుతోంది. పలువురు హీరోలను పరిశీలించిన తర్వాత మేకర్స్ చివరకు బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ మరియు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుల వద్దకు వచ్చి ఆగినట్లుగా తెలుస్తోంది. వీరిద్దరితో కూడా ఈ ప్రాజెక్ట్ గురించి మేకర్స్ చర్చించారట. ఇద్దరి నుండి కూడా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందని వార్తలు వస్తున్నాయి. వెయ్యి కోట్ల రామాణం అంటే ఖచ్చితంగా అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్. అలాంటి ప్రాజెక్ట్ లో నటించాలని ప్రతి ఒక్క నటీ నటులకు కూడా ఉంటుంది. కనుక మహేష్ బాబు అయినా రణబీర్ కపూర్ అయినా ఈ సినిమా లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందే. మరి రాముడి పాత్రకు వీరిద్దరిలో ఎవరు ఓకే అవుతారు అనేది చూడాలి.దంగల్ దర్శకుడు నితేష్ తివారి దర్శకత్వంలో ఈ భారీ ఇతిహాస చిత్రం పలు పార్ట్ లుగా తెరకెక్కబోతుందని అంటున్నారు. కరోనా వల్ల ఆలస్యం అయ్యింది కాని లేదంటే ఇప్పటి వరకు కనీసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ అయినా పూర్తి అయ్యి ఉంటుందని అంటున్నారు. 2025 వరకు కనీసం ఫస్ట్ పార్ట్ అయినా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. రామాయణం పై ఇప్పటికే ఎన్నో సినిమా లు వచ్చాయి. కాని ఈసారి రాబోతున్న సినిమా ఖచ్చితంగా అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఈతరం ప్రేక్షకులకు రామాయణం గురించి పూర్తిగా వివరించేదిలా ఉంటుందని నెటిజన్స్ మరియు సినీ ప్రియులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాముడి పాత్ర విషయంలో ఒక క్లారిటీ వస్తే రావణాసురుడి పాత్ర విషయమై చర్చలు మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా వివిధ భాషలకు చెందిన స్టార్స్ ను మరియు ఇంగ్లీష్ నటీ నటులను కూడా ఈ సినిమాలో నటింపజేసేలా ప్లాన్ చేస్తున్నారు. పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ గా ఈ సినిమా రూపొందబోతుందని అంటున్నారు.

# మలయాళ హాట్ బ్యూటీని ఎంకరేజ్ చేస్తున్న త్రివిక్రమ్..?

టాలీవుడ్ లో స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తన సినిమా టైటిల్స్ లో 'అ' అనే అక్షరాన్ని సెంటిమెంట్ గా భావిస్తారనే టాక్ ఉంది. అలానే తనకు నచ్చిన హీరోయిన్లకు వరుస అవకాశాలు కల్పిస్తూ ప్రోత్సహిస్తుంటారని అంటుంటారు. దర్శకుడి గత సినిమాలని పరిశీలిస్తే హీరోయిన్లను రిపీట్ చేస్తుంటారనే విషయం అర్థం అవుతుంది.త్రివిక్రమ్ డైరెక్ట్ చేసిన 'జల్సా' 'జులాయి' వంటి రెండు చిత్రాల్లో గోవా బ్యూటీ ఇలియానా హీరోయిన్ గా నటించింది. అలానే స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభుతో 'అత్తారింటికి దారేది' 'సన్నాఫ్ సత్యమూర్తి' 'అ ఆ' వంటి మూడు సినిమాలు చేసారు. ఇక బుట్టబొమ్మ పూజా



హెగ్దేతో కూడా హ్యాట్రిక్ మూవీ చేయబోతున్నాడు.'అరవింద సమేత వీర రాఘవ' 'అల వైకుంఠపురములో' వంటి రెండు చిత్రాల్లో పూజా హెగ్దేని హీరోయిన్ గా తీసుకున్న త్రివిక్రమ్ శ్రీనివాస్.. ఇప్పుడు మహేష్ బాబు హీరోగా చేయబోతున్న 'చూాఓః28' ప్రాజెక్ట్ లోనూ అమ్మడినే మెయిన్ హీరోయిన్ గా ఎంపిక చేసుకున్నారు. అయితే త్రివిక్రమ్ ఎంకరేజ్ చేసే టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలోకి మరో ముద్దుగుమ్మ చేరిపోయిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.త్రివిక్రమ్ స్క్రీన్ - డైలాగ్స్ అందించడమే కాకుండా అన్నీ తానై చూసుకుంటున్న 'భీమ్లా నాయక్' చిత్రంలో రానా దగ్గుబాటి భార్య పాత్రలో మలయాళ భామ సంయుక్త మీనన్ నటిస్తుందనే సంగతి తెలిసిందే. ముందుగా ఈ పాత్ర కోసం తీసుకున్న ఐశ్వర్య రాజేష్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో.. చివరకు సంయుక్త వైపు మేకర్స్ మొగ్గుచూపారు. ఇందులో ఆమె నటన నచ్చడంతో త్రివిక్రమ్ ఇతర సినిమాకు ప్రమోట్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి.త్రివిక్రమ్ శ్రీనివాస్ నిర్మాతగా మారి సితార ఎంటర్టైన్మెంట్స్ వారితో కలిసి నిర్మిస్తున్న లేటెస్ట్ మూవీ "సార్". వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ తెలుగు తమిళ ద్విభాషా చిత్రంలో కోలీవుడ్ స్టార్ ధనుష్ హీరోగా నటిస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా సంయుక్త మీనన్ ను ఫైనలైజ్ చేసిన సంగతి తెలిసిందే. త్రివిక్రమ్ చెప్పడంతోనే అమ్మడు ఈ సినిమాలో భాగమైందనే టాక్ ఉంది.అయితే త్రివిక్రమ్ ఇప్పుడు సితార ఎంటర్టైన్మెంట్ తో కలిసి ఓ యువ హీరోతో చేస్తున్న మరో ప్రాజెక్ట్ లో కూడా ఈ హాట్ బ్యూటీ సంయుక్తను హీరోయిన్ గా తీసుకున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. వరుసగా మూడు సినిమాల్లో ఛాన్స్ ఇస్తున్నాడంటే ఈ బ్యూటీ నటనకు అగ్ర దర్శకుడు ఎంత ఆకర్షితుడయ్యాడో అర్థం అవుతుందని అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.వాస్తవానికి సినిమాలో హీరోయిన్ గా ఎవరిని తీసుకుంటే బాగుంటుందో.. ఎవరైతే కంఫర్ట్ గా ఉంటుందో అలోచించి నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ దర్శక నిర్మాతలకు ఉంటుంది. సినిమా విజయానికి నటీనటులు దర్శకుడి మధ్య కంఫర్ట్ జోన్ కూడా చాలా ముఖ్యం. అందుకే ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో సంయుక్త పర్ఫార్మన్స్ నచ్చడంతో త్రివిక్రమ్ మరో అవకాశం ఇవ్వడానికి రెడీ అయ్యిందొచ్చు. వీటిలో ఒక్క సినిమా అయినా రిలీజ్ అయితే ఈ మలయాళ బ్యూటీ నటన ఎలా ఉంటుందనేది.. ఎందుకు రిపీట్ చేస్తున్నారనేది అందరికీ అర్థమవుతుంది.

# పుష్ప తో బాహుబలి సరసన చేరిపోయాడు!

అల్లు అర్జున్ పుష్ప సినిమా పాన్ ఇండియా స్థాయిలో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఏకంగా మూడు వందల కోట్ల వసూళ్లను దక్కించుకున్న అల్లు అర్జున్ పుష్ప సినిమా ఒక్క బాలీవుడ్ లో కాస్త అటు ఇటుగా వంద కోట్ల వసూళ్లను దక్కించుకుందంటూ ట్రేడ్ వర్గాల వారు అంటున్నారు. బాలీవుడ్ లో పుష్ప తో అల్లు అర్జున్ కు దక్కిన క్రేజ్ తో ముందు ముందు రాబోతున్న సినిమాలన్నీ కూడా మినిమం వంద కోట్లు అక్కడ వసూళ్లు చేస్తాయనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు మరియు ట్రేడ్ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. బాహుబలి సినిమా తర్వాత ప్రభాస్ క్రేజ్ ఎలా అయితే పెరిగిందో పుష్ప సినిమా తో బన్నీకి కూడా అలాగే క్రేజ్ పెరిగింది అనడంలో సందేహం లేదు. అందుకే ఆయన తో పాన్ ఇండియా సినిమాలను నిర్మించేందుకు బడా నిర్మాణ సంస్థలు పోటీ పడుతున్నాయి. ఇప్పటికే కమిట్ అయిన సినిమాలు కాకుండా బన్నీ పెద్ద నిర్మాణ సంస్థలతో సినిమాలకు ఓకే చెప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి.ప్రస్తుతం ఇండస్ట్రీ వర్గాల్లో ఒక ఆసక్తికర పుకారు వినిపిస్తుంది. అల్లు అర్జున్ తో ఒక భారీ సినిమాను నిర్మించేందుకు గాను లైకా ప్రొడక్షన్స్ వారు ప్లాన్ చేస్తున్నారట. ఆ సినిమాకు గాను ఏకంగా బన్నీకి వంద కోట్ల పారితోషికంను ఆఫర్ చేసినట్లుగా తెలుస్తోంది. బాహుబలి మరియు సాహో సినిమాల తర్వాత ప్రభాస్ వంద కోట్ల పారితోషికం అందుకుంటున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ స్థాయి పారితోషికంను సౌత్ నుండి అల్లు అర్జున్ కూడా లైకా వారి ద్వారా అందుకుంటున్నట్లుగా ఆ పుకారు సారాంశం. సౌత్ హీరోల్లో వంద కోట్ల పారితోషికం తమిళ స్టార్ విజయ్ అందుకుంటున్నట్లుగా చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ కనుక ఆయన చేసే ప్రతి సినిమాకు కూడా వంద కోట్లకు పైగా పారితోషికం అందుకుంటున్నాడు అనే టాక్ ఉంది.ఒక్క పుష్ప తో బన్నీ వంద కోట్ల పారితోషికం కు అర్హుడా అంటే ఖచ్చితంగా అర్హుడే అనడంలో సందేహం లేదు. ఎందుకంటే పుష్ప సినిమా తో బన్నీ తన స్టామినా ఏంటో నిరూపించాడు. తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ.. తమిళనాడు మరియు కన్నడం లో భారీగా వసూళ్లను దక్కించుకున్న బన్నీ బాలీవుడ్ లో కూడా భారీ వసూళ్లు దక్కించుకున్నాడు. కనుక పుష్ప సినిమా బన్నీ ఇమేజ్ ను ఖచ్చితంగా వంద కోట్లకు పెంచింది అంటూ విశ్లేషకులు మరియు అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. పుష్ప సినిమా పార్ట్ 2 కూడా విడుదల అయితే ఖచ్చితంగా అల్లు అర్జున్ స్థాయి మరింత పెరగడం ఖాయం..

# 'టీమిండియా అతడి సేవలను కోల్పోయింది.. అందుకే ఓడిపోయింది'



దక్షిణాఫ్రికాతో టెస్టు, వన్డే సిరీస్‌లను కోల్పోయి టీమిండియా ఘోర పరాభావం పొందిన సంగతి తెలిసిందే. తొలి టెస్టులో విజయం సాధించిన భారత్.. చివరి రెండు టెస్టుల్లో ఓటమి చెంది సిరీస్‌ను అతిథ్య జట్టుకు అప్పగించింది. అదే విధంగా మూడు వన్డేల సిరీస్‌ను 3-0 తేడాతో ప్రోటిస్ జట్టు క్లీన్ స్వీప్ చేసింది. ఈ నేపథ్యంలో వెటరన్ దక్షిణాఫ్రికా పేసర్ డేల్ స్టెయిన్ ఆసక్తికర వాఖ్యలు చేశాడు. స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా సేవలను టీమిండియా కోల్పోయిందని స్టెయిన్ పేర్కొన్నాడు."భారత్ ఖచ్చితంగా సర్ రవీంద్ర జడేజా లాంటి వారి సేవలను కోల్పోయింది. అతను అద్భుతమైన క్రికెటర్. అతను తన స్పిన్ మయాజాలంతో ఆటను మలుపు తిప్పగలడు. అదే విధంగా జడ్డూ.. బ్యాట్‌తో కూడా రాణించగలడు" అని అభిప్రాయపడ్డాడు. ఇక భారత పేస్ బౌలింగ్ గురించి మాట్లాడూతూ.. "భారత్‌కు బౌలింగ్‌లో కొంత సమస్య ఉన్న మాట వాస్తవం. బుమ్రాకి బ్యాకప్‌గా ఒక మంచి బౌలర్ కావాలి. వారికి గంటకు 140-145 కిమీ స్పీడ్‌లో బౌలింగ్ చేయగల బౌలర్ అవసరం. ఇక టెస్టు సిరీస్‌లో షమీ కూడా అద్భుతంగా రాణించాడు" అని స్టెయిన్ పేర్కొన్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**